జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
జన్మదిన శుభాకాంక్షలు ....ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు...
కోర్టు నోటీసులు/పబ్లిక్/ కంపెనీ నోటీసులు
మొదలగు ప్రకటనల కోసం
ఈ 8886022523,9000621111
9948725373
నెంబర్లలో సంప్రదించగలరు

సంపుటి 16 సంచిక 42 విశాఖపట్నం బుధవారం 04 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00




## తిరుపతి జిల్లాలో... నలుగురికి గ్రీన్ సిగ్నల్

# ఖరారైన వైసీపీ వ్యూహం..

తిరుపతి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ ఇన్‌ఛార్జ్, ఎంపీ విజయసాయిరెడ్డి తాజా పర్యటనతో రానున్న ఎన్నికలలో తిరుపతి జిల్లాలో ఆ పార్టీ అభ్యర్థిత్వాల ఎంపిక వ్యూహం ఖరారైంది. మొత్తం ఏడు శాసనసభ నియోజకవర్గాలలో నాలుగు స్థానాలకు అభ్యర్థిత్వాలు ఖరారు అయ్యాయి. మరో మూడు చోట్ల అభ్యర్థిత్వాల ఎంపిక కార్యక్రమం మొదలైంది. ఆ మూడు స్థానాల అభ్యర్థిత్వాల విషయంలో వివిధ స్థానిక నాయకుల, కీలక కార్యకర్తల అభిప్రాయాలను సేకరించడం కూడా మొదలెట్టినట్టు స్పష్టమవుతోంది. ఏడాది క్రితం ఏర్పడిన తిరుపతి జిల్లా పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాలకు 2019లో జరిగిన ఎన్నికలలో వైకాపా అభ్యర్థులు విజయం సాధించిన విషయం తెలిసిందే. తిరుపతి లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన మధ్యంతర ఎన్నికల నుంచి ఇతర స్థానిక ఎన్నికలలో కూడా విజయం సాధించడం ద్వారా ఆ పార్టీ తమకు ఎదురులేదనే ధీమాతోనే ఉంది. అయితే ఈ మధ్యకాలం లోనే చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నడుమ జిల్లా పరిధిలోని వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు ఆనం రామనారాయణ రెడ్డి పార్టీ నుంచి వెళ్లిపోవడం ఒక చిన్న కుదుపునకు కారణమైందని చెప్పక తప్పదు.కానీ గత మంత్రివర్గ విస్తరణలో తనకు స్థానం లభిస్తుందని ఆశించి అసంతృప్తితో ఉన్న రామనారాయణ రెడ్డి పార్టీని వదిలి వెళ్తారనే సంకేతాలు దాదాపు రెండేళ్ల నుంచి అందుతూ ఉండడంతో పార్టీవర్గాలు పెద్దగా స్పందించలేదు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లో కొన్ని పరిణామాలు చోటు చేసుకున్నాయి, అందులో ముఖ్యంగా చంద్రగిరి శాసనసభ్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్ర పార్టీ కార్యకలాపాలకు అవసరమని అధినేత జగన్ మోహన్ రెడ్డి భావించడంతో అయన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రంగంలోకి దిగారు. దాదాపు రెండుమూడు నెలలుగా మోహిత్ రెడ్డి తండ్రి పర్యవేక్షణలో నియోజకవర్గంలో విస్తృతంగా తిరుగుతూ ప్రచారం కొనసాగిస్తున్నారు.అలాగే తిరుపతి శాసన సభ్యుడు భూమన కరుణాకర రెడ్డిని టీటీడీ చైర్మన్ గా నియమించడంతో ఆ స్థానంలో ఆయన కుమారుడు, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డికి అవకాశం కల్పించారు. అదేవిధంగా ఆనం రామనారాయణ రెడ్డి నిష్క్రమణతో ఆ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గానే కాక జిల్లా పార్టీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి వెంకటగిరి నుంచి పోటీ చేయనున్నారు. దాన్ని ఇటీవల పర్యటనలో సాక్షాత్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కూడా ప్రకటించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అభ్యర్థిత్వానికి పోటీ వస్తారని ప్రచారం జరిగిన మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు తెలుగుదేశం పార్టీలో చేరి పోయారు.మిగిలిన గూడూరు, సూళ్లూరు పేట, సత్యవేడు నియోజకవర్గాల శాసన సభ్యుల విషయంలో స్థానిక పార్టీ వర్గాల్లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. (మిగతా 2లో..)

# వైసీపీకి కాదు.. ప్రజలకు విధేయులుగా పని చేయండి

### మచిలీపట్నం జనవాణి– జనసేన భరోసా కార్యక్రమంలో ప్రజల సమస్యలు అవగతం చేసుకున్న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్



మచిలీపట్నం అక్టోబర్ 03 ప్రజాపాలన :'సహజ వనరులను వైసీపీ నాయకులు ఇష్టానుసారం దోచేస్తున్నారు. వారు చెప్పినట్లు ఐఏఎస్, రెవెన్యూ అధికారులు ఆడుతున్నారు. ప్రజలకోసం, చట్టాల పరిరక్షణ కోసం పని చేయాల్సిన అధికారులు... వైసీపీ నాయకుల కనుసన్నల్లో పని చేయడం సరికాదు. ప్రతి అధికారి విధులకుసంబంధించి రాజ్యాంగంలో చెప్పిన విధంగా విధివిధానాలు ఉన్నాయి. వాటిని అనుసరించి పని చేయాలి తప్పితే ఏ పార్టీకో, నాయకుడో చెప్పినట్లుపని చేయడం సరికాద'ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మంగళవారం మచిలీపట్నంలో జనవాణి– జనసేనభరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి సమస్యపై పూర్తి స్థాయిలో ఆరా తీస్తూ బాధితుల ఆవేదనను మనసుతో విని స్పందించారు. వచ్చిన ప్రతి సమస్యను పరిశీలించి రాబోయే జనసేన, తెలుగుదేశం సంకీర్ణ ప్రభుత్వంలో దానిని పరిష్కరించే విధానాన్నివివరించారు. 'వైసీపీ నాయకుడు మాదిరి నోటికి వచ్చిన హామీ ఇవ్వడం కాకుండా ప్రతి సమస్యపైన సమగ్ర అధ్యయనం చేసి సమస్య శాశ్వతపరిష్కారానికి కృషి చేస్తామ'ని భరోసా ఇచ్చారు. పవన్ కళ్యాణ్ తో పాటు పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తన దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలపై ఈ విధంగా స్పందించారు...్ల విశాఖ ఎర్రమట్టి దిబ్బలు మాదిరి మచిలీపట్నం తీర ప్రాంతాల్లో ఇసుక దిబ్బలు సహజ సిద్ధంగా ఏర్పడ్డాయి. ఈ ఇసుక దిబ్బలను స్థానికవైసీపీ నాయకులు అడ్డగోలుగా దోచేస్తున్నారు. తుపాన్లు, సముద్ర అటుపోట్లుకు రక్షణ వలయంగా నిలుస్తున్న ఇసుక దిబ్బలను ఇష్టానుసారంమదోచేయడం వల్ల ఉప్పు నీరు పొలాల్లోకి ప్రవేశించి పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయని తీర ప్రాంత రైతాంగం వాపోయింది.



## 6న ఢిల్లీ పర్యటనకు జగన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 6వ తేదీన ఢిల్లీకి వెళ్లనున్నారు. రెండు రోజుల పాటు ఆయన ఢిల్లీలో ఉండే అవకాశముంది. చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఏపీ సీఎం వైఎస్ జగన్ తొలిసారిగా ఢిల్లీ వెళ్తున్నారు. ఢిల్లీ పర్యటనలో ఏపీ సీఎం జగన్ ప్రధాని మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రులతో భేటీ అయ్యే అవకాశం ఉంది. మరో వైపు ఏపీ రాష్ట్రానికి సంబంధించిన నిధుల విషయమై వీరిద్దరితో చర్చించనున్నారు. రాష్ట్రానికి చెందిన సమస్యలపై కేంద్రమంత్రులతో ఏపీ సీఎం వైఎస్ జగన్ చర్చించే అవకాశముంది. రెండు రోజుల పాటు సీఎం జగన్ న్యూఢిల్లీలోనే ఉంటారని సమాచారం.

## చంద్రబాబు స్క్వాష్ పిటిషన్ సోమవారానికి వాయిదా



ఢిల్లీ : స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై విచారణ సోమవారానికి వాయిదా పడింది.. జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ పై వాదనలు విన్నది. చంద్రబాబు తరపున సిద్ధార్థ్ లూథ్రా, హరీశ్ సాల్వే, ఏఎం సింఘ్వీ వాదలను వినిపిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గి, రంజిత్ కుమార్ వాదించారు.వాదనల సందర్భంగా హైకోర్టు తీర్పులో 17ఏని తప్పుగా అన్వయించారని కోర్టుకు హరీశ్ సాల్వే తెలిపారు. చంద్రబాబుపై పెట్టిన కేసులు కక్షపూరితంగా ఉన్నాయని చెప్పారు. ఈ కేసు విచారణను 2021 సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభించినట్టు ఏడీజీపీ లెటర్ ను బట్టి తెలుస్తోందని కోర్టుకు తెలిపారు. విచారణ తేదీని ప్రామాణికంగా తీసుకోవాలని కోరారు. 2018లో 17ఏపై చట్ట సవరణ జరిగిందని చెప్పారు. 2018 తర్వాత నమోదైన కేసులన్నింటికీ 17ఏ వర్తిస్తుందని తెలిపారు. నేరం ఎప్పుడు జరిగిందనేది ముఖ్యం కాదని, ఎఫ్ఐఆర్ ఎప్పుడు నమోదు చేశారనేదే ముఖ్యమని అన్నారు. హైకోర్టు తీర్పు, సీఐడీ అభియోగాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని చెప్పారు. సింఘ్వీ తన వాదనలు వినిపిస్తూ రాఫెల్ కేసులో యశ్వంత్ సిన్హా కేసులు ఉదహరించారు.అనంతరం ప్రభుత్వ తరుపున ముకుల్ రోహత్గి తన వాదనలు వినిపిస్తూ, ఈ కేసులో 17 ఎ చట్టం వర్తించదని తెలిపారు. దీనికి సంబంధించి గతంలో ఇచ్చిన తీర్పులను ఆయన ప్రస్తావించారు.ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో సమర్పించిన పత్రాలన్నీ సోమవారం లోపు సమర్పించాలని సీఐడీ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీని సుప్రీంకోర్టు ఆదేశించింది. (మిగతా 2లో..)

## ఫైబర్ గ్రిడ్ కేసులో లోకేష్‌కు ఊరట



అమరావతి: ఫైబర్ గ్రిడ్ కేసులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ఊరట లభించింది. ఫైబర్ గ్రిడ్ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని లోకేష్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. లోకేష్ లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ పూర్తి అయ్యింది. లోకేష్‌ను అరెస్ట్ చేస్తారనే ఆందోళన తమకుందని లోకేష్ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. అయితే లోకేష్‌ను ఇంతవరకూ ఫైబర్ గ్రిడ్ కేసులో నిందితుడిగా చేర్చలేదని ప్రభుత్వ న్యాయవాది స్పష్టం చేశారు. ఒకవేళ చేరిస్తే ఆయనకు సీఆర్‌పీసీలోని 41 ఏ కింద నోటీసులు ఇస్తామని ప్రభుత్వం తరపు న్యాయవాది చెప్పారు. 41 ఏ నిబంధనలు పాటించకపోతే కోర్టుకు విన్నవిస్తామని లోకేష్ తరపు న్యాయవాది చెప్పారు. దీంతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో సీఐడీ ఇచ్చిన 41ఏ నోటీసులోని నిబంధనలను హైకోర్టులో లోకేష్ సవాల్ చేశారు. లోకేష్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై కాసేపటి క్రితమే విచారణ జరిగింది. విచారణలో భాగంగా ఈనెల 10న లోకేష్‌ను విచారించాలని సీఐడీని కోర్టు ఆదేశించింది. లోకేష్ ప్రస్తుతం హెరిటేజ్‌లో షేర్ హోల్డర్ లోకేష్ తరపు న్యాయవాదులు చెప్పారు. ఆయనకు తీర్మానాలు, బ్యాంక్ అకౌంట్ పుస్తకాలు ఇవ్వాలంటే కంపెనీ ప్రొసీజర్ ఉంటుందని తెలిపారు. లోకేష్‌ను ఇవి అడగడం సమంజసం కాదని సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. తాము డాక్యుమెంట్లపై ఒత్తిడి చేయబోమని,నేడు విచారణకు హాజరుకావాలని సీఐడీ తరపు న్యాయవాదులు కోరారు. (మిగతా 2లో..)

## భూకంపాలతో దద్దరిల్లిన నేపాల్..

### గంటలో నాలుగుసార్లు కంపించిన భూమి



ఖాట్మండు: పొరుగున ఉన్న నేపాల్ మంగళవారం వరుస భూకంపాలతో దద్దరిల్లింది. ఇవాళ మధ్యాహ్నం కేవలం గంటల వ్యవధిలో నాలుగు సార్లు భూమి కంపించింది. ముందుగా మధ్యాహ్నం 2.25 గంటలకు 4.6 తీవ్రతతో భూమి కంపించింది. దాదాపు 10 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రం నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది.ఆ తర్వాత 2.51 గంటలకు 6.2 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రతకు నేపాల్‌తోపాటు ఉత్తర భారతదేశం కూడా కంపించింది. ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్‌తోపాటు ఉత్తరాఖండ్‌లో, ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి.ఆ తర్వాత 3.06 గంటలకు 3.6 తీవ్రతతో మరో భూకంపం చోటుచేసుకుంది. ఈ భూకంప కేంద్రం 15 కిలోమీటర్ల లోతులో నమోదైంది. ఆ వెంటనే 3.19 గంటలకు 3.1 తీవ్రతతో నాలుగో భూకంపం సంభవించింది. ఈ భూకంప కేంద్రం 10 కిలో మీటర్ల లోతులో నమోదైంది. ఇలా మొత్తం నాలుగుసార్లు భూమి కంపించింది.

bahujan bazaar బహుజన బజార్ www,bahujanbajaar.in bahujan bazaar



మిత్రులందరికీ జై భీం,

మన పోరాట యోధురాలు ఝల్‌కరీ భాయీ చరిత్రను వక్రీకరించి ఝాన్సీలక్ష్మీభాయి చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనకీ కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం. అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరులో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజనవాదం వెనుకబడుతున్న విషయం కూడా మన అందరికి తెలుసు.

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు ఆర్డరు చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం. పుస్తకాలను కొనండి, చదవండి, హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.

లాభాలు

బహుజన బజార్‌లో పుస్తకాలు కొనండి, చదవండి, చదివించండి. హాస్టల్ పిల్లలకు బహుమతిగా ఇవ్వండి


ఉచితం: రూ.1000/- తో సభ్యత్వం తీసుకున్న వారికి సంవత్సర కాలంలో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం.
రూ.500/- లకు పైన కొనుగోలు చేసే పుస్తకాలపై రవాణా ఖర్చులు ఉచితం.

ప్రతి యొక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హాస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి బహుజనాభివృద్ధి తోడ్పడండి.

జై భీం, జై పూలే, జై బహుజన

డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన IRS-vrs
చైర్మన్, స్నేహా గ్రూప్

# వైసీపీకి కాదు.. ప్రజలకు విధేయులుగా పని చేయండి





(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు,అధికారులకు ఎన్నిసార్లు ఈ సమస్య విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు. సహజవనరులు దోచుకోకుండా బలమైన చట్టాలు తీసుకురావాలి. అలాగే అధికారులు బాధ్యతగా వ్యవహరించి సహజవనరుల దోపిడీని అరికట్టాలి. రాష్ట్రంలోని 1.95 కోట్ల ఇళ్లకు విద్యుత్ మీటర్లు చెక్ చేసి బిల్లులు ఇచ్చే బిల్ రీడర్స్ కడుపు కొట్టాలని ప్రభుత్వం చూస్తోంది. 4 వేల కుటుంబాలకు సంబంధించిన సమస్య ఇది. రీడర్స్ కు ప్రత్యామ్నాయం చూపకుండా వారి పని దినాలు తగ్గించి, వారి కుటుంబాలను రోడ్డున పడేలాచేస్తున్నారు. ముఖ్యమంత్రి చెప్పే క్లాస్ వార్ ఉద్దేశం నాకు తెలియదు కానీ... క్లాస్ వార్ చేస్తూ పేద, మధ్య తరగతి బతుకులను వైసీపీ ప్రభుత్వంచిద్రం చేస్తోంది. పేదల పక్షాల నిలబడకుండా, రూ.7 వేల కోట్లు ఎవరికో మీటర్ల కాంట్రాక్టు ఇచ్చేసి వీరిని రోడ్డున పడేసే పరిస్థితి వచ్చింది. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండును జనసేన పరిగణలోకి తీసుకుంటుంది. జనసేన ప్రభుత్వం రాగానే టీడీపీతో ఈఅంశంపై చర్చించి మీకు న్యాయం జరిగేలా పోరాడుతాను.సర్వశిక్ష అభియన్ లో పదేళ్లుగా పీఈటీలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని పాదయాత్రలో జగన్ ఇచ్చినహామీ గాలిలో కలిసిపోయింది. ఆ హామీ అమలు కాకపోగా 3 నెలలు నుంచి వారికి జీతాలు ఆపేయడం దుర్మార్గం. ధర్నాలు చేస్తే ఉద్యోగాలుఊడుతాయని బెదిరించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే. కేంద్రం అందించే పథకాలు రాష్ట్రం దగ్గరకు వచ్చే సరికి నిర్వీర్యం అవుతున్నాయి. జగన్ పాదయాత్ర సమయంలో నోటికి ఏది వస్తే ఆ హామీ ఇచ్చాడు. జనవాణి కార్యక్రమంలో వస్తున్న అర్జీదారులు 'మాకు ఆరోజుల్లో జగన్ ఈ హామీ ఇచ్చాడు సర్..' అని చెబుతుంటే ఇలాంటి వ్యక్తిని జనం ఎలా నమ్మారా అని ఆశ్చర్యం వేస్తోంది. ప్రభుత్వాన్ని చూస్తేభయాందోళనలు ఎందుకు..? నాకు న్యాయం జరగనపుడు గళం విప్పే హక్కు ఉంది. భవిష్యత్తులో ప్రజలకు సమస్యలు వస్తే నిర్భయంగా వచ్చేపరిస్థితులు ఉంటాయి. 6 నెలలు ఈ ప్రభుత్వానికి సమయం ఉంది. కచ్చితంగా ప్రతి సమస్యను గుర్తుపెట్టుకొని, వాటిని పరిష్కరించే దిశగా ఆలోచన చేస్తాం. ప్రజల మంచి నీటి సమస్యను తీర్చేందుకు రూ.7,500 కోట్లతో కేంద్ర ప్రభుత్వం జల జీవన్ మిషన్ స్కీం నిధులను రాష్ట్రానికి కేటాయించింది. అయితే దీనికి సంబంధించి రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంటు కింద రాష్ట్ర ప్రభుత్వం డబ్బు చెల్లించలేదు. ఫలితంగా లక్షలాది నీటి కనెక్షన్లుఇవ్వలేకపోయారు. కనీసం గ్రామాల్లో పది బిందెల నీళ్లు కూడా ఇవ్వలేని ప్రభుత్వం ఇది. ప్రజల గొంతు తడపలేని సర్కారు ఇది. నేను సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వాడిని. నాకు తాగునీటి సమస్య మీద అవగాహన ఉంది. రాజకీయ అవినీతికి తావులేని ప్రభుత్వాన్ని తీసుకువస్తేనేప్రజల సమస్యలు తీరుతాయి. 2024లో అలాంటి రాజకీయ అవినీతికి తావులేని ప్రభుత్వాన్ని తీసుకొస్తాం. చేనేత బతికుండాలి అని మహాత్మా గాంధీ గారు చెప్పారు. అలాంటి కళను బతికించుకోవాల్సిన అవసరం ఉంది. చేనేత వస్త్రాలకు బ్రాండ్అంబాసిడర్ గా నేను ఉండటానికి కారణం చేనేత అనేది ఓ గొప్ప కళ. అందుకే వారిని చేనేత కళాకారులు అని పిలుస్తాను. చేనేత సొసైటీలనుప్రభుత్వం పట్టించుకోవాలి. వారికి పెండింగ్ లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలి. సొసైటీలు లాభదాయంగా ఉండి ఉంటే చేనేతలబతుకులు బాగుండేవి. ఆప్కోను బలోపేతం చేసే దిశగా ఆలోచించడం లేదు. వచ్చే సంకీర్ణ ప్రభుత్వంలో కచ్చితంగా చేనేతలకు సువర్ణ రోజులువస్తాయని కచ్చితంగా హామీ ఇస్తున్నాను. మచిలీపట్నం లో స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణంపై జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, వేమూరి రామకృష్ణారావులు మంగళవారం సువర్ణ కళ్యాణ మండపంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలసి, పట్టాభి స్మారక భవనం నిర్మాణానికి జరుగుతున్న అన్యాయాన్ని పవన్ కళ్యాణ్ కు వివరిస్తూ వినతి పత్రం అందజేసి వారు మీడియాతో మాట్లాడుతూ,జిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంలో స్వాతంత్ర సమరయోధులు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య జ్ఞాపకార్థం మచిలీపట్నం జిల్లా కోర్టు సెంటర్ సాయిబాబా గుడి వెనుక గల ఆర్ఎస్ నెంబర్ 371-1 ఎ2 నందు రెండు ఎకరముల స్థలము ది 25-4-22 వ తేదీన ప్రభుత్వం కేటాయించి, ఆ స్థలంలో స్వాతంత్ర సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే విధంగా కన్వెన్షన్ హాల్, మ్యూజియం, మరియు లైబ్రరీ నిర్మాణమునకు ఆంధ్ర బ్యాంక్ యూనియన్ బ్యాంకు లో విలీనం అయినందున యూనియన్ బ్యాంకు వారు 40 కోట్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చినా, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్థలం ఇచ్చిన మచిలీపట్నం నగరపాలక సంస్థ నందు వైసిపి పాలకులు అనుమతులు ఇవ్వడం లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లగా పవన్ కళ్యాణ్ స్పందిస్తూ జాతికి కృషిచేసిన మహనీయులను గౌరవించడం మనందరి బాధ్యత అని జనసేన అధినేతపవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు అన్నారు.ఆంధ్ర బ్యాంకు యూనియన్ బ్యాంకు లో విలీనం చేస్తున్న మన ఎంపీలు మాట్లాడి నిరసనలు వ్యక్తం చేయకపోవడం దురదృష్టకరం అన్నారు. ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం ను పాలకులువిస్మరించడం సిగ్గుచేటు అన్నారు. పట్టాభి స్మారక భవన నిర్మాణానికి జనసేన పోరాడుతుంది అన్నారు.

# చంద్రబాబు స్క్వాష్ పిటిషన్ సోమవారానికి వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై రోహత్గీ స్పందిస్తూ, అఫిడవిట్ వేసేందుకు సమయం కావాలని కోర్టును కోరారు. మరోవైపు, చంద్రబాబు తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా స్పందిస్తూ, తాము మొత్తం వివరాలతో సిద్ధంగా ఉన్నామని సుప్రీం ధర్మాసనానికి విన్నవించారు. ఈ కేసులో చంద్రబాబు తరఫున లూథ్రాతో పాటు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు హరీశ్ సాల్వే, మను సింఘ్వీ కూడా వాదనలు వినిపించారు. బెయిల్ కోసం వెళ్లకుండా క్వాష్ పిటిషన్ పైనే వాదిస్తున్నారని ఏపీ సీఐడీ న్యాయవాది ముకుల్ రోహత్గీ ఆరోపణలు చేశారు. చంద్రబాబుకు 17ఏ వర్తించదని అన్నారు. 2018లో 17ఏ సవరణ జరిగిందని, స్కిల్ నేరం అంతకుముందే జరిగిందని కోర్టుకు వివరించే ప్రయత్నం చేశారు. 2018కి ముందు జరిగిన వాటికి 17ఏ వర్తించదని ఎలా చెబుతారని ప్రశ్నించారు. వందల కోట్ల అవినీతి జరిగిందని రోహత్గీ పేర్కొన్నారు. జస్టిస్ బేలా త్రివేది స్పందిస్తూ అవినీతి సంగతి తర్వాత, ముందు 17ఏ గురించి చెప్పండి అని ప్రశ్నించారు. సెక్షన్ 17ఏ అవినీతి కేసులకు మాత్రమే వర్తిస్తుందా? లేక అన్ని కేసులకు వర్తిస్తుందా? అని అడిగారు. అన్ని కేసులకు వర్తిస్తుందని చంద్రబాబు తరఫు న్యాయవాది సాల్వే బదులిచ్చారు. ఈ కేసు పూర్తిగా రాజకీయ కక్ష సాధింపుతో కూడుకున్నదని సాల్వే స్పష్టం చేశారు. మరో న్యాయవాది మను సింఘ్వీ 17ఏ అంశంపై వాదనలు వినిపించారు. చంద్రబాబు అవినీతికి పాల్పడినట్టు సీఐడీ ఒక్క ఆధారం కూడా చూపలేకపోయిందని మను సింఘ్వీ కోర్టుకు వివరించారు. కాగా, స్కిల్ డెవలప్ మెంట్ కేసులో దర్యాప్తు ఎప్పుడు ప్రారంభమైందని జస్టిస్ అనిరుధ్ బోస్ ఆరా తీశారు. ఎఫ్ఐఆర్ ఎప్పుడు నమోదైందని అడిగారు. 2021 డిసెంబరు 9న ఎఫ్ఐఆర్ నమోదు చేశారని చంద్రబాబు న్యాయవాది హరీశ్ సాల్వే కోర్టుకు తెలిపారు. ఒకదాని వెంట ఒకటి ఎఫ్ఐఆర్ లు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. సిద్ధార్థ లూథ్రా కలుగజేసుకుంటూ, ఈ కేసులో చంద్రబాబును సుదీర్ఘకాలం జైల్లో ఉంచాలన్న కక్ష సాధింపు స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. అనంతరం విచారణను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది.

# ఫైబర్ గ్రిడ్ కేసులో లోకేష్‌కు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

అంత తొందర ఏముందని లోకేష్ తరఫు న్యాయవాది పోసాని ప్రశ్నించారు. ఇరువర్గాల వాదనల అనంతరం ఈనెల 10వ తేదీన విచారణకు హాజరుకావాలని హైకోర్టు ఆదేశాలు చేసింది. 10వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ మాత్రమే విచారణ చేయాలని ఆదేశించింది. న్యాయవాదిని అనుమతించాలని కూడా ఆదేశాల్లో పేర్కొంది. మధ్యాహ్నం గంటపాటు లంచ్ బ్రేక్ ఇవ్వాలని సీఐడీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# ఖరారైన వైసీపీ వ్యూహం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ పరిణామాల నేపథ్యంలో విజయసాయి రెడ్డి తాజాగా చేపట్టిన రెండు రోజుల పాటు తిరుపతి పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. రెండురోజుల పాటు ఏడూ నియోజకవర్గాల స్థానిక నాయకులతో వివిధ కోణాలలో ఆయన సమీక్ష నిర్వహించారు. దాదాపుగా అన్ని నియోజకవర్గాల పార్టీ నాయకులు, కీలక కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియచేశారు.. ఒక విధంగా ఈ రెండు రోజుల సమీక్ష అభ్యర్థిత్వాల ఖరారు ప్రక్రియకు శ్రీకారంగా అనిపించినా ఆయన మాత్రం కేవలం పార్టీని బలోపేతం చేయడానికి అవసరమైన సలహాలు సూచనలు మాత్రమే తీసుకోడానికి వచ్చినట్టు చెప్పుకున్నారు.అయితే సమీక్షా సమావేశాల క్రమంలోనే చంద్రగిరి నుంచి మోహిత్ రెడ్డి, తిరుపతి నుంచి అభినయ రెడ్డి, శ్రీకాళహస్తి నుంచి మధుసూదన రెడ్డి, వెంకటగిరి నుంచి రామ్‌కుమార్‌రెడ్డి లను అభ్యర్థులుగా పేర్కొంటూ వారి గెలుపుకోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మిగిలిన నాలుగు నియోజకవర్గాల విషయంలో పార్టీ అధినేత తగిన సమయంలో తగు నిర్ణయం తీసుకుంటారని మాత్రం ప్రకటించారు. ఈ కోణంలో చూసినప్పుడు జిల్లా పరిధిలో చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, వేంకటగిరి నియోజకవర్గాల అభ్యర్థిత్వాలు ఖరారైనట్టు స్పష్టమవుతోంది. మిగిలిన మూడు నియోజవర్గాలలో పార్టీ వర్గాల నుంచి వ్యక్తమైన భిన్న,విభిన్న అభిప్రాయాలు ఆ ముగ్గురి అభ్యర్థిత్వాల విషయంలో మరికొంత కాలంవేచి చూడక తప్పదనే సంకేతాలను విజయసాయి రెడ్డి సమీక్ష వెల్లడించింది. పైగా ఆ మూడు నియోజకవర్గాల్లో అభ్యర్థిత్వాలను ఆశించే వారు కూడా ఎక్కువగా ఉండటం కూడా వేచిచూడాల్సిన పరిస్థితికి కారణమవుతోందని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ విజయసాయి రెడ్డి తాజా పర్యటన జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల అభ్యర్థిత్వాలను ధృవీకరించి, మిగిలిన మూడు నియోజవర్గాల అభ్యర్థిత్వాలను సస్పెన్స్ లో ఉంచడానికి ఉపకరించినట్టు- చెప్పక తప్పదు.

## ఎన్.ఎస్.ఎస్. సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నా




చీరాల,అక్టోబర్ 03,ప్రజా పాలన : ఎన్ ఎస్ ఎస్ సేవా కార్యక్రమాలలో పాలు పంచుకునే అవకాశం దక్కటం అదృష్టంగా భావిస్తూ, గర్వపడుతున్నానని వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి స్పష్టం చేశారు. ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాల యాల అనుబంధ కళాశాల, డా.ఎన్.టి.ఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల వారు, చీరాల మండలం, కావూరి వారి పాలెంలో,ఏర్పాటు చేసిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ఉల్లాసంగా, ఉత్సాహంగా ముగిసింది.ముగింపు రోజు సేవా కార్యక్రమాలలో భాగంగా, వనమహోత్సవం నిర్వహించా రు. ఉసిరి,నేరేడు,చింత మొద లగు చెట్లను, గ్రామ పాఠశాల ఆవరణలో నాటారు. ముగింపు సభలో డా.ఎన్.టి.ఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ మాట్లాడు తూ, ఇవ్వడంలో ఉన్న తృప్తి తీసుకోవటంలో ఉండదన్నారు. ఆడపిల్లలవిద్య ప్రాముఖ్యత ను వివరించారు. ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ల ను,ఎన్ఎస్ఎస్ వాలం టీర్లను అభినందించారు. కళా శాల తరుపున, సేవా కార్యక్ర మాలలో సహాయ,సహకారాలు అందించిన చీరాల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూ రి రమణారెడ్డి కి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. డా.సి.హె చ్.వి.వి.సత్యనారాయణ మా ట్లాడుతూ, మానవ సేవే మాధ వ సేవ అని, అలాగే సేవ చె య్యడం, మన జీవనంతో మ మేకం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.వి.శ్రీనివా సరావు మాట్లాడుతూ,ఎన్.ఎ స్.ఎస్. ప్రత్యేక శిబిరం ద్వారా, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ కు, గ్రామ వాతావరణం,గ్రామ ప్రజ ల జీవనశైలి ఎలా ఉందో, తెలు సుకోవడానికి కూడా తోడ్పడుతుందని,శిబిరం ద్వారా విద్యా ర్థుల్లో నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయన్నారు. వ్యవసాయ ఇంజనీరింగ్ కళా శాల అసోసియేట్ డీన్ డా. డి.డి. స్మిత్ మాట్లాడుతూ, ఎన్ ఎస్ ఎస్ ముఖ్య ఉద్దేశమైన నా కోసం కాదంటూ..., మీ కోసం మేమంటూ.., అన్న నినాదానికి వాలంటీర్స్ ప్రతిరూపాలుగా నిలిచి న్యాయం చేశారని, వాలంటీర్ల సేవలను అభినందించారు.చీరాల రైతు భరోసా కేంద్రాల ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి మాట్లాడుతూ, కళాశాల యాజమాన్యానికి,ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్స్, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు, కావూరి వారి పాలెం గ్రామానికి చేసిన సేవకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఎన్ ఎస్ ఎస్ సేవా కార్యక్రమా లలో పాలు పంచుకునే అవకా శం దక్కటం అదృష్టంగా భావి స్తూ, గర్వపడుతున్నానని స్ప ష్టం చేశారు. ఆటల పోటీలలో గెలిచిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్,గ్రామ వాలంటీర్లు వాళ్ళ అభిప్రాయా లను, అనుభవాలను వ్యక్తపరి చారు.ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్స్ డా.విమల బీరా, డా. బ్లెస్సి సా గర్, వ్యాయామ అధ్యాపకులు ఫణీంద్ర కుమార్ నిర్వహణలో, ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది.

## ప్రపంచ ఫోటోగ్రఫీ పోటీలు - 2023 విజేతలకు సన్మానం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 3 : ఫోటో జర్నలిస్టులు "క్లిక్" మనిపించే ఫోటోలు రాజకీయ సామాజిక చైతన్యానికి దోహద పడతాయని, సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. 1994 కు ముందు ఎన్టీఆర్ ప్రజాగర్జన యాత్ర, 2019 లో ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి పాదయాత్ర ల సందర్భంగా తీసిన పలు ఫోటోలు ప్రజలకు వారిపట్ల వున్న మద్దతు ను కళ్ళకు కట్టినట్లు చూపించాయని ఆయన గుర్తుచేశారు. ఆ రెండు సంఘటనలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చేశాయని ఆయన పేర్కొన్నారు. అనంతర కాలంలో ఆ నాయకులిద్దరూ ముఖ్యమంత్రులయ్యి, ప్రజారంజక పాలనకు శ్రీకారం చుట్టారన్న సంగతి అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. స్థానిక సి.ఆర్. మీడియా అకాడమీ కార్యాలయంలో ప్రపంచ ఫోటోగ్రఫీ పోటీలు - 2023 విజేతలకు మంగళవారం జరిగిన సన్మాన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫోటో జర్నలిస్టులు తీసిన ఫోటోల వల్ల సమాజంలో జరిగే అక్రమాల పై అధికారులు, పాలకులు దృష్టి పెట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిన విషయం సర్వ సాధారణమని ఆయన అన్నారు. ఫోటో జర్నలిస్టులు తీసి ప్రచురించిన ఫోటోల వల్ల అర్హత కలిగి ప్రభుత్వ ప్రయోజనాలు అందుకోలేని నిరుపేదలకు చాలా సందర్భాల్లో న్యాయం జరిగిన సంగతిని కూడా ఆయన గుర్తుచేశారు. ఫోటో జర్నలిస్టుల రాక కోసం రాజకీయ నాయకులు ఎదురుచూసిన ఎన్నో సందర్భాలు తాము జర్నలిస్టుగా పని చేసిన కాలంలో చూశామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి తరపున మీడియా అకాడమీ ఫోటో జర్నలిస్టులను గుర్తించి గౌరవిస్తోందని కొమ్మినేని అన్నారు.ఆంధ్రప్రదేశ్ అధికార భాష కమీషన్ ఛైర్మన్ పి.విజయ బాబు మాట్లాడుతూ ఒక్క ఫోటో వెయ్యి మాటలు పలుకుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి.ఆర్ కృష్ణం రాజు మాట్లాడుతూ, ప్రపంచ గమనాన్ని మార్చిన అనేక సంఘటనలకు ఫోటో జర్నలిస్టులు తీసి ప్రచురించిన ఫోటోలు కారణమని అన్నారు. హిట్లర్ రెండవ ప్రపంచ యుద్ధంలో చేసిన అక్రమాలు, అమెరికా సైనికులు వియత్నాంలో జరిపిన దారుణ కాండలు అనేకం వెలుగు చూసేందుకు ఫోటో జర్నలిస్టులు చూపిన తెగువ మరిచిపోలేమన్నారు.సి. ఆర్. మీడియా అకాడమీ సెక్రటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ గతంలో నేర పరిశోధనలో ఫోటోల పాత్ర ప్రాధాన్యత వహించేదన్నారు. ఫోటోజర్నలిస్టుగా తాము పనిచేసిన కాలంలో అత్యంత హృదయవిదారకమైన సందర్భం అప్పటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన పావురాలగుట్ట వద్ద అప్పటి మంత్రి దీప ప్రజ్వలనం చేసిన ఫోటో తీయడమని కర్నూలుకు చెందిన ఫోటో జర్నలిస్టు వడ్డే శ్రీనివాస రావు చెప్పారు. హైదరాబాద్ లో బషీరాబాగ్ రైతు ఉద్యమం సందర్భంగా జరిగిన కాల్పుల లో కళ్ళ ముందే రైతులు కుప్ప కూలిపోయే సంఘటన చిత్రించడం ఫోటో జర్నలిస్టుగా తమ కెరీర్ అంతటికీ దురదృష్టకరమైనదని విశాఖపట్నంకు చెందిన ఫోటోజర్నలిస్టు ఊడిమూడి పెద్దిరాజు పేర్కొన్నారు. సునామి సంఘటన అనంతర బీభత్స పరిస్థితుల్ని చిత్రించడం తమ కెరీర్ అంతటికీ కష్ట మైనదని ఒంగోలు కు చెందిన ఫోటోజర్నలిస్టు కొమ్మూరి శ్రీనివాస్ గుర్తు చేసుకున్నారు. గత గోదావరి పుష్కరాల దుర్ఘటనలో మరణించిన సందర్భం చిత్రీకరణ తమ కెరీర్లో కెల్లా దురదృష్టకరమైనదిగా టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రిన్సిపాల్ ఫోటో జర్నలిస్టుగా పనిచేస్తోన్న ఆలపాటి శరత్ కుమార్ వెల్లడించారు.ప్రపంచ ఫోటోగ్రఫీ పోటీలు - 2023 విజేతలను సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, అధికార భాష కమీషన్ అధ్యక్షులు పి.విజయబాబు, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి.ఆర్ కృష్ణంరాజు సన్మానించారు. కార్యక్రమంలో ఫోటో ఇండియా అధినేత, ఇండియా టుడే ఫోటో జర్నలిస్టు శ్రీనివాస రెడ్డి, విశ్రాంత ఫోటో జర్నలిస్టు ఆనంద్, రవి కుమార్, సి.ఆర్. మీడియా అకాడమీ ఓ.ఎస్.డి. శ్రీ ఎస్. శ్రీనివాస జీవన్, అక్కౌంట్స్ అధికారి ఎం.ఎస్. ఎన్ మూర్తి, డేటా ప్రాసెసింగ్ అధికారి ఎం. లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి రక్షయే జగనన్న ఆరోగ్య సురక్ష



చీరాల, అక్టోబర్ 03, ప్రజా పాలన : ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి రక్ష యే జగనన్న ఆరోగ్య సురక్ష అని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని, నియోజకవర్గ వ్యాప్తంగా, సక్రమంగా అమలు అయ్యేలా చూసేందుకు,ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇంచార్జ్ వెంకటేష్ లు చేస్తున్న కృషి అభినంద నీయమని, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు.చీరాల మండలం కావూరి వారి పాలెం లో ఎం. పి. డి. ఒ. నేతాజీ పర్యవేక్షణ లో నిర్వహించిన, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఛైర్మన్ రమణా రెడ్డి స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకుని, గ్రామస్తులను ప్రోత్సాహించా రు.కార్యక్రమంలో ఛైర్మన్ రమణారెడ్డి, ఎంపిడిఓ నేతాజీ, పంచాయతీ సెక్రటరీ గౌసియా బేగం,వై ద్యుల బృందం, వైద్య సిబ్బంది, సచివాలయ అధికా రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



నరసాపురం, అక్టోబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) : గాంధీ జయంతి సందర్భంగా ఇంటర్నేషనల్ యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వర రావు, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, కాపు వనిత క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, కాపు వనిత క్లబ్ సభ్యుల చేతుల మీదుగా 15 మంది మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాపు వనిత క్లబ్వా స కార్యక్రమాలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అహింసే ధ్యేయంగా జీవించిన గాంధీ మహాత్ముని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. క్లబ్ అధ్యక్షురాలు పుప్పాల ఉమా మహేశ్వరి, కార్యదర్శి బండి నాగవెంకట స్వర్ణలత, కోశాధికారి రంగినీడి భరణిలు మాట్లాడుతూ కాపు వనిత క్లబ్ సేవల్ని మరింత విస్తృత పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల ఉష కమల, పుప్పాల శశికళ, ఆర్ దుర్గాభవాని, కంబాల వెంకటలక్ష్మి, మైలవరపు ఝాన్సీ లక్ష్మీబాయి, సుంకర రాజకుమారి, మల్లంపల్లి పద్మావతి, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చోరవతో ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు సువర్ణ అవకాశం




పాకాల మండలం అక్టోబర్ 03 (ప్రజాపాలన న్యూస్): ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు సువర్ణ అవకాశంగత మార్చి, మే నెలలలో జరిగిన ఇంట ర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులు కానీ విద్యార్థులు మరియు అంతకు ముందు పరీక్షలు వ్రాసి ఫెయిల్ అయిన వారు తక్షణమే పరీక్ష ఫీజు చెల్లించి రాబోవు 2024 మార్చి నెలలో జరుగు పబ్లిక్ పరీక్షలకు, అలాగే తరగతులకు హాజరు కావచ్చని తిరుపతి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి విశ్వనాథ నాయక్ నేడు పాకాల బాలికల కళాశాల సందర్శనలో భాగంగా తెలిపారు. అలాగే విద్యార్థులు అందరూ ఇంటర్ పాస్ అయి ఏదో ఒక ఉపాధి లేక ఉద్యోగం పొందాలనే ఆశయంతో ప్రభుత్వం చొరవతో ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఈ చర్యలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్తను తొలగించండి.




ఏర్పేడు ప్రజా పాలన న్యూస్ ఏర్పేడు గ్రామంలోని అశోక్ నగర్ కు చెందిన ఒక ఇంటి ఖాళీ స్థలంలో చెత్తాచెదారం వేయడం వలన దోమలు వృద్ధి చెంది దోమకాటుకు మలేరియా డెంగ్యూ వైరల్ ఫీవర్ ఫైవ్ పాయింట్ మొదటి వ్యాధులను చుట్టుపక్కల ఉండే గ్రామస్తులందరూ జ్వరంతో బాధపడుతున్నారని అశోక్ నగర్ కు చెందిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఏర్పేడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య ఈ విషయం మీద వెంటనే స్పందించి చెత్తను తొలగించి దోమలచెరువు నుండి కాపాడగలరని అశోక్ నగర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పల్లె పల్లెలో పేదలకు వరంగా మారిన జగనన్న సురక్ష పథకం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 3:విశాఖ జిల్లా భీమిలి నియోజికవర్గంలో పేద ప్రజలకు ఆరోగ్యమే సంపద అనే విధంగా కొత్త విధానంతో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యాన్ని అందించడమే వైకాపా ముఖ్య ఉద్దేశమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు పేద ప్రజలకు సంపూర్ణ వైద్యం అందించడమే ప్రభుత్వ బాధ్యత అని మంగళవారం ఆనందపురం మండలం లోడగలవానిపాలెం పంచాయతీ సచివాలయం వద్ద జగనన్న సురక్ష అనే కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్మోహన్ రెడ్డి అని ఇంటి వద్దకే వైద్యం అనేది ఏ ప్రభుత్వం చేయలేని విధంగా చేస్తుందని ఏ ఒక్కరు కూడా వైద్యానికి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా మెరుగైన వైద్యం అందించడమే వైకాపా ప్రభుత్వం లక్ష్యమని శాసనసభ్యులు తెలిపారు శాసనసభ్యులు తెలిపారు. జగనన్న సురక్షలో భాగంగా సచివాలయం పరిధిలో ఎంపీ డీ ఓ లావరాజు,యం ఆర్ ఓ యల్ రామారావు తదతరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను విధానాన్ని ఉపసంహరించుకోవాలి



మచిలీపట్నం అక్టోబర్ 03 ప్రజాపాలన మంగళవారం వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, బహుదేశ కార్మిక పోరాటాలకు సంఘీభావంగా కార్మిక, కర్షక ఐక్యవేదిక కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నం నవకళ సెంటర్లో ఈరోజు ఉదయం ఉదయం మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు మాట్లాడుతూ మనువాద, మతోన్మాద బిజెపి ప్రభుత్వం నుంచి భారత రాజ్యాంగాన్ని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానం నుండి కాపాడుకొనుటకు మరో స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాలని, కార్మిక, కర్షక,ప్రజల ఐక్యత పోరాటాలతో సాధ్యమవుతుందని అన్నారు. ఈ దేశంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయని పరిస్థితి, చదువుకున్న వారికి ఉద్యోగాలు ఇవ్వని పరిస్థితి దేశంలో నిరుద్యోగం మరింత పెరుగుతుందని, కార్మికుల కనీస వేతనాలు కోసం ఆందోళన చేస్తే వాటిని అణచివేసే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య హక్కులను ఖూనీ చేస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగ పోరాటాలకి గుర్తిస్తూ ప్రధానమంత్రి గారు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతాంగాన్ని నిర్వీర్యం చేసే నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, 2021 అక్టోబర్ 3న ఉత్తరప్రదేశ్లో లక్కింపూర్కేరిలో రైతుల అత్యాకాండలో ప్రధాన కుట్రదారుడైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా ను పదవి నుండి తొలగించి ప్రాసిక్యూట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు లింగం ఫిలిప్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, కార్మిక కర్షక వ్యతిరేకవిధానాలను విరమించుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను మానుకోవాలని ఆయన అన్నారు. తెలుగు రైతు సంఘం నాయకులు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ చారిత్రిక రైతు పోరాటం సందర్భంగా రైతులపై పెట్టిన తప్పుడు కేసులను ఇప్పటికైనా ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు. ఏఐఎఫ్టీయూ న్యూ నాయకులు వెంకట్రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, రైతాంగాన్ని గిట్టుబాటు ధర కల్పించాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణజిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీలకు ఇచ్చిన జగనన్న హామీలను వెంటనే అమలు చేయాలని, గత ఆరు నెలలుగా ఉన్న సెంటర్ హద్దులను తీయాలని వెంటనే చెల్లించాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26,000 చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్, జిపిఎస్ను రద్దుచేసి ఓ పి చేస్తున్న అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. కార్యక్రమంలోకాంగ్రెస్, ఐ ఎన్టీయు సి నాయకులు చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి పవన్, సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, ఎల్ఐసి యూనియన్ మచిలీపట్నండివిజన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్, టీ చంద్రపాల్ , బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు ఏ.ఏడుకొండలు, యోనస్, ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్ ధనుంజయరావు, పి నాగయ్య అంగన్వాడి యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు టీ. సుజాత, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ పి ఐ ఆవిర్భావ దినోత్సవం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : జగ్గంపేట అక్టోబర్ 3: ఘనముగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం జిల్లా అధ్యక్షులు జుత్తుక నాగేశ్వరరావు అధ్యక్షతన జగ్గంపేట కోళ్ల ఫారం వద్ద ఉన్న అంబేద్కర్ గారి విగ్రహం నికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆర్ పి ఐ సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ గారు అక్టోబర్ మూడో తేదీన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ను స్థాపించారు ఆ పార్టీ నుండి నాటి నుండి నేటి వరకు చట్టసభలలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు బూర్జీవ పార్టీలను నమ్మొద్దని ఆ పార్టీల వారు మనలను అవసరానికే వాడుకుంటారు తప్ప మనకు రాజ్యాధికారం ఇవ్వరు అని బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అన్న మాటలు నేను ఒక మొక్కను నాటుతున్నాను ఈరోజు మొక్కను మీరు నీరు పోసి పెంచండి రేపు పెద్ద చెట్టు అయ్యి మీకు మంచి ఫలాలు ఇస్తూ నీడనిస్తుంది, నేను మీకోసం ఒక గుడిసెను వేసినాను ఆ గుడిసెను భద్రంగా చూసుకోండి మేడలు ఉన్నవారు మేడలో నివసించడానికి రమ్మంటారు వెళ్లే ముందు మీ గుడిసెను తొలగించకండి రేపు అనే రోజున మేడలలో ఉన్న వారికి మీ అవసరం లేకపోవచ్చు అప్పుడు వారు మిమ్మల్ని బయటకు నెట్టేస్తే తిరిగి మరల అదే గుడిలోకి రావలసి ఉంటుంది ఆ గుడిసెను భద్రంగా కాపాడుకోమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నా దేశ ప్రజలకు ఇస్తున్నాను ఆ పార్టీని భద్రంగా కాపాడుకోమని హెచ్చరించి చెప్పినారు దళిత ప్రజాశక్తి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మురారి రవికుమార్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చివరి రోజుల్లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాను స్థాపించి పేద ప్రజలందరూ ఆ పార్టీని బలపరుచుకుని ఆ పార్టీ ద్వారా రాజ్యాధికారం సాధించాలని రాజ్యాధికారం సాధించాలి అంటే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాను అభివృద్ధి పథంలో నడిపించాలి రాజ్యాధికారం సాధించిన నాడు పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నిందితాయని మంచి విద్య వైద్యం ఉద్యోగాలు సంపాదించుకోవచ్చునని అన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి నూకతట్టు వెంకటరమణ వడ్లపాటి జయబాబు కొప్పుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాద బాధితునికి బందరు బెరాక మినిస్ట్రీస్ అధినేత బి.కిరణ్ పాల్ 40 వేలు ఆర్థిక సహాయం



మచిలీపట్నం అక్టోబర్ 03 ప్రజాపాలన :ప్రయివేట్ ఉపాధ్యాయులు గావున్న ఒడుగు శంకరరావు గారి కుమారుడు పృద్వీ శంకర్ హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ లో పనిచేస్తూ రోడ్డుప్రమాదానికి గురై తలకు తీవ్రంగా గాయాలతో పాటు రెండు కాళ్ళు ముక్కలు గా పలుచోట్ల విరగటం జరిగింది. తల్లిదండ్రులు ఇప్పటికే సుమారు 20లక్షల రూపాయలు ఖర్చు చేయగా..కాళ్లకు సర్జరీ అవసరమైన విషయం ఏపి పి టి ఎల్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బట్టు శ్యామ్ ప్రసాద్ బెరాకా కిరణ్ పాల్ దృష్టి కి తేగా మంగళవారం చల్లపల్లి లోని సన్ ఫ్లవర్ కాలనీలోని వారి ఇంటికెళ్లి 40 వేల రూపాయలు చల్లపల్లి ఎం ఈ ఓ పి .వెంకటేశ్వరరావు ద్వారా సహాయం అందించారు. శంకరరావు పెద్ద కుమారుడు రెండు సంవత్సరాల క్రితం గూడూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న పాల్ కళ్ళు చెమర్చాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్. గుడిసేవ ప్రదీప్ ,ప్రయివేటు టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లా ఫణిబాబు, జీ .నాగ జ్యోతి మరియు సామాజిక కార్యకర్త దాసి సీతారామరాజు , తదితరులు పాల్గొన్నారు. బాబు త్వరగా కోలుకోవాలని అందరూ కోరుకున్నారు.


## జగ్గంపేటలో చంద్రబాబు అక్రమ అరెస్టు కు నిరసనగా 19వ రోజు రిలే నిరాహార దీక్షలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట సెప్టెంబర్ 22: జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ "బాబుతో నేను" ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహారదీక్షలో భాగంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక క్లస్టర్ ఇన్చార్జి బస్వా సూర్య ప్రకాశరావు ఆధ్వర్యంలో ఇర్రిపాక, మామిడాడ, మర్రిపాక, నరేంద్ర పట్నం, భావారం, కాండ్రేగుల, గొల్లలగుంట, గుర్రంపాలెం, రామవరం గ్రామాల నుంచి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు జగ్గంపేట మెయిన్ రోడ్డు లోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహం పక్కన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో రిలే నిరాహార నిరసన దీక్ష 19 వ రోజు కొనసాగాయి. ముందుగా నల్ల కండువాలు వేసి రిలే నిరాహార దీక్షలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ సైకో జగన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అందుకే ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని చంద్రబాబు అక్రమ అరెస్టు చేసి 25 రోజులు పూర్తి కావస్తున్న బెయిల్ రాకుండా ఈ ప్రభుత్వం అడ్డుకుంటుందని ఈ ప్రభుత్వానికి ప్రజలు తొందర్లోనే విముక్తి ప్రసాదిస్తారని రాబోయే సుస్థిరపాలనకు తెలుగుదేశం, జనసేన పార్టీలను ఆదరించడానికి రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, అడబాల వెంకటేశ్వరరావు, జీను మణిబాబు, బుర్రి సత్యనారాయణ, కొత్త కొండబాబు, రామిశెట్టి చంద్ర రావు, డి. మురళి రాజు, గద్దె మారుతి, బొడ్డేటి సుమన్, పడాల రాంబాబు, పోలం సత్యనారాయణ, మండపాక పెద్దకాపు, కాపవరపు వెంకటరమణ, మండపాక పాపారావు, మండపాక వెంకటేశ్వరరావు, కలి కట్ల గంగాధర్, పెందుర్తి ఆసియా, కంచి కృష్ణ, నాగం బుజ్జి, ఎల్లపు దొరబాబు, మండపాక పెద్ద, జ్యోతుల సత్యమూర్తి, పడాల ఈశ్వరరావు, చనుపోయిన నూకరాజు, కోండ్రపు సూరిబాబు, జ్యోతుల నాగబాబు, దాట్ల రాంబాబు రాజు, కూసుమంచి సత్యనారాయణ, పూసల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా శిక్షణా సంస్థ తరపున చేతి వృత్తులలో మెళుకువలపై నైపుణ్య తరగతులు

ప్రజాపాలన, విజయవాడ ప్రతినిధి :సాంకేతిక శిక్షణ సంస్థ ద్వారా అర్హులైన అభ్యర్థులు 2023 డిసెంబర్ లో నిర్వహించు శిక్షణ పథకమును సద్వినియోగించుకోవాలని రాష్ట్ర ఉపాధి మరియు శిక్షణా సంస్థ సంచాలకులు బండి నవ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది చివరి మాసంలో శిక్షణ అందించనున్న క్రాఫ్ట్స్ మెన్ ట్రైనింగ్ నకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. రెండు సంవత్సరాల నిడివిగల కోర్సులకు గతంలో 2018 లో ప్రవేశం పొందిన ఏదైనా ట్రేడ్ నకు సంబందించిన అభ్యర్థులు శిక్షణ కేంద్రాన్ని సంప్రదించాలని డైరెక్టర్ సూచించారు. అఖిల భారత వృత్తి విద్యా శిక్షణా సంస్థ తరపున చేతి వృత్తులలో మెళుకువలపై నైపుణ్య తరగతులు నిర్వహించేందుకు జాతీయ మండలి ఈ ఏడాది డిసెంబర్ మాసంలో వార్షిక వ్యవస్థ అనుసరించి అనుబంధ అభ్యర్థులు, ఏడాది ముగింపునకు మిగిలిన అభ్యర్థులకు చివరి అవకాశం కల్పించనునట్లు డైరెక్టర్ నవ్య వివరించారు.సంబంధిత రుసుము ది. 09-11-2023 లోపుగా చెల్లించాల్సి ఉంటుందని అదే చివరి తేదీగా గుర్తించాలని డైరెక్టర్ సూచించారు.ఇతర వివరాల కోసం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ని సంప్రదించాలన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 04,అక్టోబరు 2023

# ఆత్మరక్షణలో ఆంధ్ర పాలకుడు

ఆంధ్రప్రదేశ్‌లో 24 రోజుల క్రితం ఒక మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేసి రాజమండ్రి జైలులో నిర్బంధించారు. ఆ నాటి నుంచీ రాష్ట్రంలోని మీడియాలో ఆ అరెస్టుకు సంబంధించిన వార్తలు మినహా మరేవీ కనపడడం లేదు. అరెస్టు ఘట్టాలు, సిబిసిఐడి పోలీసుల వీరంగం, పాలక ప్రతిపక్షాల పరస్పర దూషణలు, కోర్టు విచారణలు, నిరసన ప్రదర్శనలు... ఇవే మీడియాకు ప్రధాన వార్తలయ్యాయి. మాజీ ముఖ్యమంత్రి అరెస్ట్ సమయంలో ప్రతిష్ఠాత్మక జీ20 సమావేశాలు న్యూఢిల్లీలో జరుగుతున్నప్పటికీ తెలుగు మీడియాలో వాటికి అంతగా ప్రాధాన్యం లభించలేదు. నిరుద్యోగులు, రైతులు, పేదలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నా, అవినీతి తారస్థాయికి చేరుకున్నా, శాంతిభద్రతలు దిగజారినా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారినా ఎవరూ పట్టించుకోని పరిస్థితిని సృష్టించేందుకే జగన్ లండన్‌లోనే వ్యూహరచన చేసినట్లు కనపడుతోంది. ఈ పరిణామాలు వచ్చే ఎన్నికల వరకూ ఇదే విధంగా కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజలకు జవాబు దారీగా ఉండాల్సిన ప్రజా ప్రతినిధులు మీరు నేరస్థులంటే మీరు నేరస్థులని పరస్పరం దూషించుకుంటూ ఉంటుంటే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఎలా లభిస్తుంది? జగన్మోహన్ రెడ్డి ఆర్థిక నేరాలకు పాల్పడిన నేరస్థుడని, ఆయన 16 నెలలు జైలులో ఉన్నారని, బెయిల్ మీద ఉంటూ ముఖ్యమంత్రి పదవి నిర్వహిస్తున్న ఏకైక నేత ఆయనేనని ప్రజలు ఇప్పటివరకూ అనుకుంటున్నారు. అయితే తన ప్రత్యర్థి అయిన మాజీ ముఖ్యమంత్రి కూడా నేరస్థుడేనని, ఒక వేళ బెయిల్ మీద విడుదలయితే. ఆయన కూడా తన లాగే బెయిల్ మీద బయటకు వచ్చిన నేరస్థుడని ప్రచారం చేసే అవకాశం వైసీపీకి లభిస్తుందని జగన్ భావిస్తున్నట్లు అర్థమవుతోంది. తండ్రి అధికారం మాటున అవినీతిపనులకు పాల్పడి జైలు పాలై ప్రస్తుతం అధికారంలో ఉన్న నేత ప్రతిపక్ష నాయకుడిపై అవినీతి ఆరోపణలు చేయడం, అందుకు వందిమాగధులు వంత పాడడం హాస్యాస్పదంగా కనపడుతోంది.మరో అయిదారు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఘట్టం ప్రారంభమవనున్నది. ఈ తరుణంలో మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయడంలో ఆయన నేరం కన్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజకీయ పన్నాగం, కక్ష సాధింపు ఎక్కువగా ఉన్నట్లు కనపడుతోంది. జగన్ అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగున్నరేళ్లు కావస్తోంది. గత ముఖ్యమంత్రి పాలనలో తీసుకున్న అనేక నిర్ణయాల్లో అవకతవకలు, అక్రమాల గురించి తెలుసుకోవాలంటే అందుకు ఎక్కువ సమయం పట్టదు. అయితే జగన్ సర్కార్ ఈ నాలుగున్నరేళ్లూ వృథా చేసి ఇప్పుడు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో ఒక కుంభకోణం జరిగిందని చెబుతోంది. కుంభకోణం కంటే అందులో ప్రత్యర్థిపై అవినీతి ముద్ర వేయాలనే హడావిడే ఎక్కువగా ఉన్నదని సిబిసిఐడి హంగామా చూసినా, రిమాండ్ రిపోర్టు చదివినా అర్థమవుతోంది. వైసీపీలో ఉన్న మంత్రులు, చిన్నా, పెద్దా నాయకులు చాలరన్నట్లు ఆఖరుకు సిఐడి అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్తో కూడా అమరావతిలో, ఢిల్లీలో విలేఖరుల సమావేశాలు నిర్వహించేలా చేసిన తీరు స్పష్టం చేస్తున్నదేమిటి? అవినీతిని బయటపెట్టడం కన్నా ఆ ఆరోపణల ఆధారంగా ప్రత్యర్థిపై పైచేయి సంపాదించడం జగన్ ఉద్దేశం అని ఎవరికైనా అర్థమవుతుంది. భారతీయ జనతా పార్టీ అవినీతిని ఏమాత్రం సహించదు. అయితే ఈ మొత్తం వ్యవహారంలో బిజెపి ప్రమేయం ఎక్కడా లేదు. రాష్ట్రాల వ్యవహారాల్లో కేంద్రం జోక్యం చేసుకోలేదు. అయినప్పటికీ ఇదేదో కేంద్రంలో బిజెపి అండతో జరిగినట్లుగా దుష్ప్రచారం జరుగుతోంది. ఈ దుష్ప్రచారంలో వైసీపీ నేతల ప్రచారమే ఎక్కువగా ఉన్నట్లు కనపడుతోంది. నిజానికి ఒక మాజీ ముఖ్యమంత్రి అవినీతి చేసినట్లు ఆధారాలు ఉంటే ఒక పద్ధతి ప్రకారం ఆయనకు నోటీసులు ఇచ్చి పిలిపించి, ఆయన తప్పు చేశాడని ధ్రువీకరించుకున్న తర్వాతే న్యాయస్థానం అనుమతితో చర్యలు తీసుకుంటే ఎవరూ పెద్దగా తప్పు పట్టేవారుకాదు. కేంద్రంలో ఈడీ అనేక ఆర్థిక నేరాలకు సంబంధించి నిందితులను పలుసార్లు పిలిపించిన తర్వాతే తప్పనిసరి పరిస్థితులలో అరెస్టు చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణానికి దారితీసిన అక్రమ మద్య విధానాన్ని ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా స్వయంగా రూపొందించారని తెలిసినప్పటికీ ఈడీ అనేకసార్లు పిలిపించి ప్రశ్నించి ఆ తర్వాతే అరెస్టు చేసింది. ఇప్పుడు ఇన్నర్ రింగ్ రోడ్ వ్యవహారంలో లోకేశ్‌కు నోటీసులు ఇచ్చి పిలిపించినట్లు ఆయన తండ్రిని కూడా పిలిపించి ప్రశ్నించి ఉంటే ఏమయిఉండేది? ఈ లోపు ఆయన పారిపోయిఉండేవారు కాదు కదా. కాని జగన్ ప్రభుత్వ ఉద్దేశం తన రాజకీయ ప్రత్యర్థిని అరెస్టు చేసి, జైలులో వేసి తద్వారా అధిక ప్రచారానికి ఆస్కారం ఇచ్చి ఆ ప్రచారం మధ్య తన అక్రమాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే. విచిత్రమేమంటే ఈ కుంభకోణానికి కారకులైన అజయ్ కల్లం, ప్రేమ్ చంద్రారెడ్డి వంటి ప్రధాన అధికారులపై చర్యలు తీసుకోకపోవడం!గత నాలుగున్నరేళ్లుగా జగన్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. సాగునీరు, తాగు నీరు, ఉద్యోగాలు, విద్యుత్ రంగం, సంక్షేమపథకాల అమలు, పరిశ్రమలను ఏర్పాటు చేయడం విషయంలో జగన్ సర్కార్ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. ఆఖరుకు కరువు ప్రాంతమైన రాయలసీమలో కూడా సాగునీటి ప్రాజెక్టుల అమలుకు జగన్ ప్రభుత్వం సరైన మొత్తంలో నిధులు కేటాయించలేకపోయింది. దాదాపు 40 సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండిపోయాయి. సకాలంలో నిర్మించకపోవడం వల్ల ప్రారంభ అంచనాలకు మించి ఆ ప్రాజెక్టుల వ్యయం బాగా పెరిగిపోతోంది. జగన్ ప్రభుత్వ నిర్వాకాల వల్ల పోలవరం ప్రాజెక్టు ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియని దుస్థితిలో పడింది. 69 నదులు ఆంధ్రప్రదేశ్ లో ప్రవహిస్తున్నప్పటికీ వాటి పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకునే వివేకం కూడా వైసీపీ సర్కార్‌కి లేకపోయింది. ముఖ్యమంత్రి సొంత ప్రాంతమైన రాయలసీమలో సమాంతర కాలువల పేరిట జగన్ సర్కార్ వేలకోట్ల అవినీతికి పాల్పడుతోంది. సీమ ప్రజలు ఈ వాస్తవాన్ని గమనిస్తున్నారు. వైసీపీ ప్రభుతపాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిసినందువల్లే జగన్మోహన్ రెడ్డి ఆత్మరక్షణలో ఉన్నట్లు కనపడుతోంది. లేకపోతే తనకు, తన కుటుంబ సభ్యులకు, ఆఖరుకు విదేశాల్లో విద్యాభ్యాసం చేస్తున్న కుమార్తెలకు కూడా ఎస్‌పిజి తరహాలో కట్టుదిట్టమైన భద్రత కల్పించేందుకు అసెంబ్లీలో బిల్లును ఆయన ఎందుకు ప్రవేశపెడతారు? ఎవరి నుంచి తనకు ప్రమాదం ఉన్నదని జగన్ అనుకుంటున్నారు? నేర మనస్తత్వం ఉన్న ఆయనకే ఈ విషయమై బాగా తెలుసు అనడంలో సందేహం లేదు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో వెనక్కు వెళుతుంటే తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు అవినీతి, జైళ్లు, బెయిళ్ల చుట్టూ రాష్ట్ర రాజకీయాలు తిరిగేలా జగన్ వ్యూహం పన్నడం దురదృష్టకరం. అయితే ప్రజలు ఆయన భావిస్తున్నట్లుగా అంత అమాయకులు కారు.

# పాలకుల నిర్లక్ష్యంతో 'ప్రకాశం'లో దుర్భిక్షం...

ప్రకాశం జిల్లా లోని శ్రమజీవుల్లో 2 లక్షల మంది నిత్యం వలసల్లోనే వుంటున్నారు. భవన నిర్మాణ, వ్యవసాయ పనుల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్తున్నారు. పట్టుమని వెయ్యి మందికి ఉపాధి కల్పించే ప్రభుత్వ రంగ పరిశ్రమ ఒక్కటీ లేదు. నేటికీ యూనివర్శిటీ లేని జిల్లా ఇది. విద్య, ఉపాధి, వైద్యం కోసం వలసలే గతి. సగానికిపైగా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు వెళ్ళవు. తాగు నీరే కాదు, అనేక గ్రామాలలో వాడుకునే నీరు కూడా కొనుక్కోవాల్సిన దయనీయ స్థితి. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని, జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రభుత్వం ప్రకటించాలనే ప్రధాన డిమాండ్‌తో సిపిఐ(యం) పోరుబాట పాదయాత్ర (సెప్టెంబర్ 10-23) సాగించింది. ఈ యాత్ర ద్వారా ప్రజల కష్టాలు, కడగండ్లు, వనరులున్నా వినియోగం లోకి తీసుకురాని పాలకుల నిర్లక్ష్యం, నిత్యం కరువు కాటకాలు, వలసలతో గడుస్తున్న బడుగుల జీవితాలు, వారి బిడ్డలను సాకుతున్న అవ్వలు, తాతల యాతనను చూసి పాదయాత్ర బృందానికి గుండెలు బరువెక్కాయి. 'ప్రకాశం'ను వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలని సిపిఐ(యం) 2016 నుండి నిరంతర ఉద్యమాలు సాగిస్తున్నది. ఆ కేసులు నేటికీ కొనసాగుతున్నా యి. పాలకులు, జిల్లా ప్రజా ప్రతినిధులు మాత్రం వెనుకబాటు ఊసే ఎత్తడంలేదు. పదవులు కాదు, ప్రజా సమస్యలు గుర్తిం చండని పాలకులను ప్రశ్నించాలని ప్రజల్ని మేల్కొల్పేందుకే ఈ పాదయాత్ర సాగింది.




**వెనుకబడిన జిల్లాగా గుర్తించటానికి ఇవి చాలవా ?**

జిల్లాలో వర్షపాతం సహజంగానే తక్కువ. అత్యధిక సాగుభూమి వర్షాధారమే. జిల్లా ఏర్పడిన ఈ 53 ఏళ్ళకాలం లో 38 సంవత్సరాలు తగిన వర్షాలు లేవని కేంద్ర ప్రభుత్వమే కరువు జిల్లాగా ప్రకటించింది. మరో ఐదారేళ్ళు భారీ వర్షాలు, వరదలతో పంటలు లేక, పనులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ప్రభుత్వ రికార్డులే చెబుతున్నాయి. ఇవి చాలవా వెనుకబడిన జిల్లాగా ప్రకటించటానికి. అక్షరాస్యత రాష్ట్రంలో 67 శాతం వుంటే జిల్లాలో 63 శాతం. మహిళలు, దళిత, గిరిజనుల్లో ఇది మరీ తక్కువ. జిల్లా లోని శ్రమజీవుల్లో 2 లక్షల మంది నిత్యం వలసల్లోనే వుంటున్నారు. భవన నిర్మాణ, వ్యవసాయ పనులకు సుదూర ప్రాంతాలకు వెళు న్నారు. పట్టుమని వెయ్యి మందికి ఉపాధి కల్పించే ప్రభుత్వ రంగ పరిశ్రమ ఒక్కటీ లేదు. నేటికీ యూనివర్శిటీ లేని జిల్లా ఇది. విద్య, ఉపాధి, వైద్యం కోసం వలసలే గతి. సగానికిపైగా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు వెళ్ళవు. తాగునీరే కాదు, అనేక గ్రామాలలో వాడుకునే నీరు కూడా కొనుక్కోవాల్సిన దయనీయ స్థితి.

**వనరుల్ని ఒడిసిపట్టే నాథుడేడి ?**

జిల్లాలో గుండ్లకమ్మ, మూసి, పాలేరు, మన్నేరు, అట్లేరు, తీగలేరు, సగిలేరు లాంటి నదులతోపాటు, అనేక వాగులు, వంకల ద్వారా వర్షం కురిసినప్పుడు వృధాగా సముద్రం పాలౌతున్న నీరు 55 టి.యం.సి.లు వుంటుందని నిపుణులు చెబుతున్నారు. వాటికి చెక్‌డ్యామ్‌లు, ఆనకట్టలు, రిజర్వాయర్లు ఏర్పాటు చేసి ఒడిసిపట్టే ఆలోచన చేయని పాలకుల నిర్లక్ష్యం వల్ల నిత్యం నీటికరువు ఏర్పడుతున్నది. పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి వెలుగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో అంతుబట్టటం లేదు. లోపల వున్న నిర్వాసిత ప్రాంతాల్లో మౌలిక వసతులు పాతికేళ్ళుగా నిలిచిపోయాయి. వారి బాధ వర్ణనాతీతం. దొనకొండ మండలం కొచ్చర్లకోట వద్ద గుండ్లకమ్మపై చెక్‌డ్యాం నిర్మించడం ద్వారా 7 చెరువులకు నీరు చేరితే...సగం మండలం ప్రజల అవసరాలు తీర్చే అవకాశం వుంది. దానికి రూ.15 కోట్లు కేటాయిస్తే చాలు. చీమకుర్తి వద్ద యన్.యస్.పి. కాలువ కారుమంచి మేజర్‌కు గండిపడి 25 గ్రామాలకు చెందిన పంటలు ఎండిపోతున్నా పట్టించుకున్న దిక్కు లేదు. సంగమేశ్వరం ప్రాజెక్టు రూ.50.55 కోట్ల అంచనాతో ప్రారంభమైంది. ఒక గొయ్యి మాత్రమే తీశారు. నేడు అది పూర్తికావడానికి రూ.206 కోట్లు కావాలట. గుండ్లకమ్మ ప్రాజక్టు గేట్లు కొట్టుకొని పోయి ఏడాది దాటింది. 3.87 టి.యం.సిల నీరంతా సముద్రం పాలౌతున్నా ప్రభుత్వానికి పట్టలా. 42 గ్రామాలు, జిల్లా కేంద్రానికి తాగునీరు, 80 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టుపట్ల పాలకుల తీరిది. పాలేటిపల్లి రిజర్వాయర్ కాల్వల పని మొదలేకాలేదు. రామతీర్థం జలాశయం ఆశయం నెరవేరేదెప్పుడో? మొగిలి గుండాల చెరువు, ఎర్ర ఓబనపల్లె లిఫ్టు, కంభం చెరువు, కాల్వల పూడిక తొలిగింపు, కోటకట్ట చెరువు, మోపాడు రిజర్వాయర్ తదితర మధ్యతరహా నీటి వనరుల పనులు నత్తనడకన సాగుతున్నాయి. అధికార పార్టీల నేతలు ట్యాంకర్ల ద్వారా నీరు తోలుతూ తమ స్వార్థ ప్రయోజనాలు నెరవేర్చుకుంటున్నారు తప్ప, ప్రజల గొంతు తడిపే శాశ్వత ఆలోచనలు చేయడం లేదు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గెలాక్సీ గ్రానైట్, పలకల పరిశ్రమలు ప్రభుత్వాల పన్నుల భారంతో సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. ఉన్న ఉపాధి కాస్తా అడుగంటుతున్నది. పండ్ల తోటల ఆధారంగా జ్యూస్ ఫ్యాక్టరీలు, కోస్తా ప్రాంతంలోని ఇసుక ఆధారంగా పింగాణి పరిశ్రమ, సుబాబుల్, జామాయిల్ కర్రతో పేపర్ మిల్లు, 4 వేల ఎకరాల వ్యాన్‌పిక్‌లో పరిశ్రమలు, దొనకొండ మండలంలోని 25,856 ఎకరాల పడావు భూముల్లో పారిశ్రామిక కారిడార్, పామూరు, పి.సి.పల్లి మండలాల్లో 14,231 ఎకరాల్లో 'నిమ్జ్' ఏర్పాటు ద్వారా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తామన్న మాటలు నీటిమూటలయ్యాయి.

**రైతు-కూలీల దుస్థితి**

కొలభీమునిపాడులో రూ.1200 ఖర్చు చేసి బీరకాయ విత్తనాలు తెచ్చి పంట వేస్తే చీడ అంటుకుని రూ.300 వచ్చాయని ఓ రైతు చెప్పాడు. ఆ పక్క గ్రామంలో గోరుచిక్కుడు ఎకరం వేసిన భార్యాభర్తలిద్దరూ రోజుకు బస్తా కోస్తే కేజీ పది రూపాయల చొప్పున రూ.500 వచ్చాయి. గిట్టుబాటు కాలేదు, కూలి రేటు కూడా రాలేదన్నారు. మిర్చి పంట 1.30 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఎకరాకు సగటున రూ.1.25 లక్షలు ఖర్చవుతున్నది. రేటు నిలకడ లేక అప్పులతో బతుకుతున్నామని వాపోయారు. మిర్చి కొనుగోలు కేంద్రం జిల్లాలో ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని కోరారు. 2 లక్షల ఎకరాలకు పైగా కంది పంట వేస్తున్నారు. తగినన్ని కొనుగోలు కేంద్రాలు లేవు. కొండేపిలో ఏర్పాటు చేయాలని కోరారు. కరివేపాకుకు మద్దతు ధర లేదని చెప్పారు. 2 లక్షల ఎకరాల్లో సాగు కావలసిన వరి పంటకు పాలకులు ఉరివేశారు. దీంతో కూలీల పని దినాలు కూడా క్రమంగా పడిపోతున్నాయి. జిల్లాలో 1.50 లక్షల వ్యవసాయ కార్మిక కుటుంబాలుండగా వీరిలో 70 శాతం మందికి పైగా సెంటు సాగు భూమి లేదు. జిల్లాలో వున్న 1.30 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ప్రభుత్వం పేదలకు పంచిన భూమి కూడా పెత్తందార్లు కాజేస్తున్నారు. తాడివారిపల్లిలో 7 దశాబ్దాలుగా 80 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్న పేదలను బలవంతంగా తొలిగించి అక్రమార్కులకు కట్టబెట్టే ప్రయత్నం అధికార పార్టీ నేతలు చేస్తున్నారు. గ్రామీణ ప్రజలకు కొంత ఆసరాగా వున్న ఉపాధి హామీ ఈ కాలంలో గ్రామాల్లోని అధికార పార్టీ నేతల అక్రమాలతో పేదలకు దూరమౌతున్నది. పనుల కోసం అమ్మా, అయ్యా సుదూర ప్రాంతాలకు వలస పోతే బిడ్డల ఆలనా పాలనా బాధ్యత అవ్వాతాతల మీద పడింది. పరిస్థితి అధ్వానంగా మారి చిన్నారుల చదువు చట్టుబండలౌతున్నది. ఇళస్థలాలు, పక్కా గృహాల సమస్య తీవ్రంగా వుంది. 69,539 జగనన్న ఇళ్ళు మంజూరైతే 15,266 పూర్తి అయ్యాయని ప్రభుత్వం చెబుతున్నది. క్షేత్ర స్థాయిలో చూస్తే అత్యధిక ప్రాంతాల్లో నిర్మాణాలు ప్రారంభించక కాలనీ స్థలాలు కంపచెట్లతో నిండి వున్నాయి. 5 పట్టణాల్లో మంజూరైన 24,360 టిడ్కో ఇళ్ళలో 9,508 నిర్మాణంలో ఆగిపోయి శిధిలావస్థకు చేరుకుంటున్నాయి.

**కన్నీళ్ళు తెప్పిస్తున్న కిడ్నీ బాధితుల గాథలు**

ఆహారం లేకపోయినా నీరు తాగి కొంత కాలం బతకొచ్చంటారు. కానీ జిల్లాలోని మూడు వంతుల భూభాగంలో ఫ్లోరిన్ శాతం అధికంగా వున్నందున ప్రజలు ఆ విషపు నీరు తాగి 30 ఏళ్ళకే ముసలోళ్లవుతున్నారు. కిడ్నీ వ్యాధితో కొందరు అర్థాంతరంగా ప్రాణాలు కోల్పోతున్నారు. కనిగిరి నియోజక వర్గంలో ఫ్లోరిన్ పీడ మరీ అధికం. ప్రస్తుతం ప్రతి గ్రామంలో పదికి తగ్గకుండా వ్యాధిగ్రస్తులు వారానికి రెండుసార్లు కనిగిరి వచ్చి డయాలసిస్ చేయించుకొంటూ జీవచ్ఛవాల్లా వున్నారు.

**మౌలిక వసతులు ఏవీ ?**

నివాస ప్రాంతాల్లో రోడ్లు వేసిన చోట కాల్వలు లేక మురుగు పెరిగి దోమల ఆవాసాలుగా మారాయి. పారిశుధ్యం పడకేసింది. పంచాయతీలు బ్లీచింగ్ చల్లటానికి కూడా నిధులు లేక నీలుగుతున్నాయి. విలేజి హెల్త్ సెంటర్లు పేరుకే పరిమితం అయ్యాయి. ప్రజలు రోగాలతో పెద్దాసుపత్రులకు వెళ్ళి అప్పుల పాలౌతున్నారు. మార్కాపురం మెడికల్ కాలేజి పనులు, నడికుడి శీకాళహస్తి రైల్వే మార్గం పనులు నత్తనడకన సాగుతున్నాయి. రక్షిత మంచినీటి పథకాలకు ఉద్దేశించిన 28 స్కీములు కదలడం లేదు. కొత్తగా మంజూరైన పథకాల పనులు సాగటం లేదు. ఆసియా లోనే పెద్దదైన పాల పొడి ఫ్యాక్టరీ మూలబడింది. ప్రభుత్వ, సహకార రంగంలోని ప్రకాశం పాల ఉత్పత్తిదారుల సహకార కేంద్రం (పాల డెయిరీ) అమూల్ పరమైంది. దాని భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. పాడి రైతులు జీవితాలు దిక్కుతోచని స్థితి లోకి నెట్టబడ్డాయి. జిల్లా ప్రజల దుర్భర జీవితాలను, వారి దురవస్థలను ప్రత్యక్షంగా చూసిన పాదయాత్ర బృందం... ప్రజా సమస్యల పట్ల పాలకుల నైజాన్ని ప్రశ్నించాలని, పోరాటాల ద్వారానే పథకాలు, చట్టాలు, హక్కులు సాధ్యమౌతాయని తెలియచెప్పే ప్రయత్నం చేసింది. వాటి సాధనకు మరో ఉద్యమం చేపట్టాలని భావించింది.

# మా ఇళ్లపై ఎందుకీ దాడులు?

గాంధీ జయంతి నాడు రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రజాసంఘాల నేతల ఇండ్లపై నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఎ) దాడులు చేసింది. ఈ సంఘాల్లో చైతన్య మహిళాసంఘం, హెచ్ఆర్ఎఫ్, సిఎల్‌సి, కుల నిర్మూలన పోరాట సమితి, బంధుమిత్రుల సంఘం, విరసం వంటి వివిధ ప్రజా సంఘాలు అనేకం ఉన్నాయి. చైతన్య సంఘం కార్యకర్తలకు నెలరోజుల నుంచి ఎన్ఐఎ నోటీసులు పంపుతున్నది. హైదరాబాదులో తమ ఆఫీసుకు రావాలని వాట్సప్‌లో నోటీసులు పెట్టి, ఫోన్లు చేస్తున్నారు. గవర్నమెంట్ టీచర్‌గా పనిచేస్తున్న ఇ. జయ అనే ఒక కార్యకర్త స్కూలుకే వచ్చి, చైతన్య మహిళా సంఘాల్లో పనిచేస్తే ఇంటిమీద దాడి చేస్తాం, మీ బస్తీలో పరువు లేకుండా చేస్తామని బెదిరించారు. ఇది రాజ్యాంగం ఇచ్చిన హక్కు, ఎవరైనా ఏ సంఘంలోనైనా పని చేయవచ్చు అని వాళ్ళతో ఆమె గట్టిగానే చెప్పింది. ఈ నేపథ్యంలో, ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో చైతన్య మహిళా సంఘం కార్యకర్తలైన పద్మ, రాధ, రమ ఇండ్లపై, తెలంగాణలో అనిత ఇండ్లపై సోదాలు చేసి ఫోన్లు, పుస్తకాలు తీసుకొనిపోయారు. ముంచింగి పుట్ట కేసు పేరుతో మొత్తం 84 మంది ఇండ్లమీద రైడ్స్ చేశారు. పొద్దుటూరులో పనిచేస్తున్న పద్మ అనే కార్యకర్త ఇంటికి వచ్చి ఆమె అత్తగారి వద్ద ఉన్న డబ్బు పన్నెండున్నర లక్షలు, ఆమె పుట్టింటి వారు ఆస్తి పంచగా వచ్చిన డబ్బు కూడా పోలీసులు తీసుకొనిపోయారు. పద్మ అత్తగారు దీనికి సంబంధించిన డాక్యుమెంట్స్ పోలీసులకు చూపించినా కూడా వాళ్ళు వినలేదు. నా కొరకు వచ్చి మా అత్తగారి డబ్బు ఎలా తీసుకెళ్తున్నారు అని పద్మ అడిగితే, నీతో ఎవరు కలిసి ఉన్నా మాకు సంబంధం లేదు, ఇవ్వకపోతే బ్లాక్ మనీ కేసు పెడతామని చెప్పి డబ్బు తీసుకొనిపోయారు. ఈ విధంగా మహిళా సంఘం వారిని కుటుంబ సంబంధాల నుంచి వేరు చేస్తున్నారు.చైతన్య సంఘం 28 ఏళ్ల నుంచి మహిళా సమస్యల కొరకే పనిచేస్తున్నది, మహిళా సమస్యల మీద ఇతర మహిళాసంఘాలతో కలిసి పనిచేస్తుంది. మహిళలను చైతన్యం చేయడం ఈ సంస్థ లక్ష్యం కాబట్టి కార్యక్రమాలన్నీ బహిరంగంగానే ఉంటాయి. ఇందులో రహస్యం ఎక్కడిది, ఎవరితోనో సంబంధాలు పెట్టుకోవాల్సి అవసరం ఏముంది?మా సంఘం కార్యక్రమాలకు మహిళలు రాకుండా చేయాలనే ఉద్దేశంతో ఈ దాడులు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ఎన్నికలు దగ్గరలో ఉన్న నేపథ్యంలో, ఓట్లకోసం వచ్చే నాయకులను స్థానిక సమస్యల పరిష్కారం కొరకు మహిళలు ప్రశ్నిస్తారని, చైతన్యంతో నిలదీస్తారని పాలకుల భయం. సంఘాలతో మహిళలు కలవకూడదని, చైతన్యం పొందకూడదనే ఉద్దేశంతో ఇలాంటి దాడులు జరుగుతున్నాయి. ప్రజా సంఘాలను ప్రజలకు దూరం చేయాలన్న ఉద్దేశంతో ఈ రకమైన నిర్బంధాన్ని ప్రభుత్వం ప్రజాసంఘాలపై కొనసాగిస్తుంది. చిన్నపిల్లలపై అత్యాచారాలు, వరకట్న వేధింపులు పాశవికంగా జరుగుతున్నాయి. నిందితులను పట్టుకొని శిక్షించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. బాధితులకు అండగా ఉండి రాజీలేని పోరాటం చేస్తున్నందుకు మొదటినుంచి చైతన్య మహిళా సంఘం అంటే ప్రభుత్వానికి కంటగింపుగా ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రజలంతా మాలాంటి సంఘాలకు మద్దతు పలకాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

# జగన్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ: మాజీ మంత్రి పితాని




భీమవరం, అక్టోబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుపై భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్, పశ్చిమగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో మంగళవారం తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొని సంఘీంభావం తెలిపారు. ఈసందర్భంగా పితాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అరాచక పాలన తీవ్ర స్థాయికి చేరిందని తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేయడంతో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని విమర్శించారు. సిబిఐ, ఈడి నమోదు చేసిన 22 కేసులలో అర్థిక నేరగాడుగా ఉన్న జగన్ గురించి దేశ ప్రజలందరికీ తెలుసని చంద్రబాబు నిజాయితీ గురించి కూడా ప్రపంచవ్యాప్తంగా తెలుసునని చంద్రబాబుకు అవినీతి మరక అంటించాలనే కుట్రతో జైలుకి పంపడం అవివేకమని అన్నారు. ప్రతిపక్ష పార్టీలను విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్న సకలశాఖ మంత్రి తమ బూతుల మంత్రుల నోళ్లను అదుపులో పెట్టుకోవాలని శాంతియుతంగా మహాపాదయాత్ర నిర్వహించాలనుకుంటే ప్రతిపక్షాలకు 144 సెక్షన్ విధించి వైసిపి వారిని స్వేచ్ఛగా బయట తిరగనిస్తున్నారని ఆయన ఆరోపించారు. తెదేపా అధినేత నుండి ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై అత్యధిక కేసులు మోపి తనతాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నిరాహారదీక్ష శిబిరంవద్ద టిడిపి నాయకులు అవినీతికి అధికారం నీతికి ఉరికంభం అంటూ వినూత్న రీతిలో ఉరి వేసుకుని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమవరం మాజీ ఎమ్మెల్యే పులవర్తి రామాంజనేయులు తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, నియోజకవర్గ పరిశీలకుడు దానరి ఆంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్, పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేవు వెంకన్న, గూడూరి సుబ్బారావు, వీరవల్లి శ్రీనివాస్, ఘంటా త్రిమూర్తులు, సయ్యద్ నసిమబేగం, మాదాసు కనకదుర్గ, ఎండి షబీనా, బి.పద్మ, గంధం రాధ, గునుపూటి తిరుపాల్, ఎద్దు ఏసుపాదం, బొక్కా సూరిబాబు, కోళ్ల నాగబాబు, విన్నకోట వినాయక్ నేదునూరి గంగాధర్, ఎండి ఫిరోజ్, నల్లం గంగాధర్, కోళ్ల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట అక్టోబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి మండ ల పరిధిలోని బండిపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను పాల్గొని ఆరోగ్యశ్రీ బిర్యాని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజారోగ్యానికి రా ష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని దాని లో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారుముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి పెద్దపేట వేస్తున్నారని అన్నారు.ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వైద్య నిపుణుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇలాంటి మం చి కార్యక్రమాలు ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండల శ్రీనివాస్ గౌడ్,యూత్ ప్రెసిడెంట్ బజారు సా యి,మహిళా అధ్యక్షురాలు కాసరగడ్డ సీతమ్మ,సొసైటీ అధ్యక్షులు వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీల్లో 98 శాతం వైసీపీ ప్రభుత్వం నెర వేర్చింది: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



చందర్లపాడు అక్టోబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి మం డల పరిధిలోని కోనాయపాలెం గ్రామంలో గడపగ డపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే జగన్మోహన్ రావు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తు న్న సంక్షేమ ఫలాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హా మీల్లో 98 శాతానికి పైగా వైసీపీ ప్రభుత్వం నెరవేర్చిం దని ఆయన తెలిపారు జగన్ మోహన్ రెడ్డి పారద ర్శక పాలన అందించడంతో పాటు నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పటిష్ట చర్యలు తీ సుకుంటున్నారని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రా ష్ట్రం లో లేనన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రవేశపెట్టారని చెప్పారు. పథకాల అమల్లో పక్ష పాత వైఖరి చూపకుండా అన్ని వర్గాలకు అర్హతే ప్రా మాణికంగా అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటే పాలన ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజల ప్రత్యక్షంగా చూస్తున్నా రని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతిని ధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరు లు పాల్గొన్నారు

## వాలంటీర్ సేవకు అభినందనలు తెలిపిన ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం సచివాలయం-1 లో వాలంటర్ గా సేవలు అందిస్తున్న లిరాగం పద్మలి క్లస్టర్ నందు బొండపల్లి గణపతి గారు ఆరోగ్యం బాలేక కాకినాడ ప్రతాప్ నగర్ లో అరుణ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్నారు, ఆయన రాలేరు కావున గణపతి గారు ఉన్న హాస్పిటల్ కి వెళ్లి నిన్న వృదాప్యం పెంక్షన్ ఇవ్వడం జరిగింది. సీఎం జగన్మోహన్ రెడ్డి గారు వాలంటీర్లు ద్వారా పేద ప్రజలకి ఎలాంటి ఇబ్బంది పడకుండా సేవలందించాలి అనే నమ్మకాన్ని మరొకసారి నెరవేర్చిన వాలంటీర్ రాగం పద్మ గారిని అభినందించడం జరిగింది.

## అరెస్టులు నిరసన కార్యక్రమాలను ఆపలేవు

**తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల, డాక్టర్ లలిత్**



పల్నాడు జిల్లా .నరసరావుపేట .అక్టోబర్ 3 (ప్రజా పాలన ప్రతినిధి. ): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా యల్లమంద గ్రామంలో తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు , కడియాల రమేష్ , డాక్టర్ లలిత్ ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో నిరసన కార్యక్రమాలు చేపడితే అరెస్ట చేస్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం అరెస్టులు చేస్తే భయపడేది ఎవరూ లేరని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు చంద్రబాబుకు అండగా ఉన్నారని అన్నారు చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టారని మహిళలకు సంక్షేమ పథకాలు అందించారని అన్నారు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతో మంది యువకులకు ఉపాధి కల్పించి వారికి ఉద్యోగ భద్రత చేపట్టిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు అరెస్టులకు తెలుగుదేశం పార్టీ నాయకులు భయపడరని అన్నారు చంద్రబాబు లోకేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు అండగా ఉంటారని ఎలమందల్లో నిరసన ర్యాలీగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ మహిళలు అత్యధికంగా పాల్గొని నారా చంద్రబాబు నాయుడు కి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను




జగ్గయ్యపేట అక్టోబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి పట్టణ పరిధిలోని తొమ్మిదవ సచివాలయం 21 వ వార్డుజెం డా చెట్టు ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వ కా ర్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్ర మాలను గూర్చి వివరించారుసంక్షేమ పథకాలతో కూ డిన బ్రోచర్ ను లబ్ధిదారులకు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్ర జల కు మేలు జరుగుతుందన్నారు. ప్రజాసంకల్ప పాద యాత్ర ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హా మీని నెరవేర్చి మనసున్న ముఖ్యమంత్రిగా పేరు తె చ్చుకున్నారని అన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,చేనేత విభాగం అధ్య క్షులు పెంటి శ్రీనివాస్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డ్ నాయకులు సోమవరపు బాబు,అలసపూరి స త్యనారాయణ, ముత్యం,ముత్యాల నవీన్,రాజేష్,షేక్ నౌమన్ తదితరముఖ్యనాయకు లు,కార్యకర్తలు,అ భి మానులు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రతిరోజు త్రాగునీరు అందిస్తున్నాం: కమి షనర్ జయరాం



నందిగామ అక్టోబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ మున్సిపల్ కమిషనర్ జయరాం ఒక ప్రకటనలో మా ట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరికీ త్రాగునీరు అం దించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ఆయ న తెలిపారు రోడ్లు విస్తరణలో భాగంగా కొన్నిచోట్ల మాత్రమే పైపులు పగలడం వలన మంచినీటి సరఫ రాకు కొంత అంతరాయం ఏర్పడినటువంటి విషయం ప్రజలు అర్థం చేసుకోవాలని మిగిలిన ప్రాంతాలలో మంచినీటి సరఫరాకు అవాంతరాలు లేవని ఆయన తెలిపారు ఇటీవల రోడ్డు వెడల్పు లో భాగంగా కోర్టు వద్ద కల్వర్టు నిర్మాణ పనుల సమయంలో పైపులు ప గిలి 19 20 వార్డుల కు మూడు రోజులు మంచినీటికి కి అంతరాయం కలిగింది ఆ మూడు రోజులు మంచి నీటికి ఇబ్బంది లేకుండా ప్రజలకు వాటర్ ట్యాంకుల ద్వారా త్రాగు నీటిని అందించాము హుటాహుటిన నూతన వాటర్ పైపులు వేసాము మరమ్మత్తులు అ యిపోయాయి ఇప్పుడు ఎలాంటి మంచినీటి ఇబ్బం దులు లేవన్నారుపట్టణంలో ఏ వార్డులైన త్రాగునీరు సమస్య ఉంటే వెంటనే నన్ను సంప్రదించాలని కమిష నర్ తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను ప్రారంభించిన ఎ మ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని పల్లగిరి చౌటపల్లి తదితర గ్రామాలలో జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు ప్రారంభించారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూప్రజారోగ్యానికి ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధి క ప్రాధాన్యత ఇస్తున్నారన్నారుప్రతి ఇంటికి వైద్యారో గ్య సిబ్బంది వెళ్లి ప్రజలందరి ఆరోగ్య వివరాలను న మోదు చేసి అవసరమైన వైద్య సేవలు అందించడం తో పాటు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులను కూడా అందజేయడం జరుగు తుందని తెలిపారుఅనంతరం మహిళా, శిశు సంరక్ష ణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన స్టా ళ్లను పరిశీలించారుఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్ర తినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## భువనేశ్వరికి మద్దతు తెలిపిన డాక్టర్ రాజ్యలక్ష్మి




నరసాపురం, అక్టోబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గాంధీ జయంతి రోజు సోమవారం రాజమండ్రిలో సత్యమేవ జయతే పేరుతో నిరాహార దీక్షలో పాల్గొన్న నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరికి సంఘీభావంగా మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి రిలే నిరాహార దీక్షలో పాల్గొని తమ మద్దతు ప్రకటించారు. ఈ సంధర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం పాటుపడిన చంద్రబాబును వైసిపి ప్రభుత్వం ఏవిధమైన ఆధారాలు లేకుండా అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి రిమాండ్ విధించడం దుర్మార్గ చర్యని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు పట్ల మన రాష్ట్ర ప్రజలతో పాటు దేశ విదేశాల్లోని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ నిరసనలు వ్యక్తం చేయడం చంద్రబాబునాయుడు యొక్క నిజాయితీ, నిబద్ధతకు నిదర్శనమని ఆమె అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు పట్ల ముఖ్యమంత్రి జగన్ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని చంద్రబాబు కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వస్తారని ఈ కష్ట కాలంలో తాము భువనేశ్వరి వెన్నంటే వుంటామని డాక్టర్ రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం లక్ష్యం



ప్రజాపాలన ,(ఎన్ఆర్ పురం- ప్రతినిధి): ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని జిల్లా టీకాల అధికారి రవిరాజు తెలిపారు. మంగళవారం ఎస్ఆర్ పురం మండలం కటికపల్లి పాఠశాల ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని, ప్రతి ఇంటిని జల్లెడలా పట్టి ప్రతి ఇంటి గడప వద్దనే ప్రజలకు ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ఒక్క రూపాయి కూడా భారం లేకుండా నాణ్యమైన వైద్యం అందించడమే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చే రోగులకు ఉచితంగా మందులు ఉచితంగా కంటి పరీక్షలు మరియు రాష్ట్రంలోని ప్రజల అన్ని రకాల ఆరోగ్య సమస్యలు గుర్తించి తగు వైద్యం అందించడంతో పాటు గర్భిణీలు బాలింతలు రక్తహీనత బాధితుల పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ మందులు ఫుడ్ సప్లిమెంట్స్ ఉచితంగా అందిస్తామని తెలిపారు. కటిక పల్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నాలుగు మంది రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, తాసిల్దార్ లోకనాథ్ పిళ్లై, మండల వైద్యాధికారి పల్లవి, ఆరిమాకులపల్లి వైద్య అధికారి బాలసుబ్రమణ్యం రెడ్డి, వైద్య అధికారి గౌరీ, సూపర్వైజర్ యమునా, ల్యాబ్ టెక్నీషియన్ షణ్ముగం, ఫార్మసిస్ట్ జగదీష్, సర్పంచ్ మడయ్య, సురేష్, నాయకులు మాజీ వాటర్ షెడ్ చైర్మన్ గుణశేఖర్ నాయుడు ,తదితరులు పాల్గొన్నారు.

## వారాహి యాత్రపై బొమ్మిడి నాయకర్ సమీక్ష




నరసాపురం, అక్టోబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాలుగో విడత వారాహి యాత్ర ఈనెల 5వ తేదీన కైకలూరు నియోజకవర్గం లో జరగనున్న నేపథ్యంలో వారాహి యాత్రను విజయవంతం చేసేందుకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ బొమ్మిడి నాయకర్ జనసేన పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యుడు కనకరాజు సూరి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల చంద్రశేఖర్, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ జుత్తిగ నాగరాజు, రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ సభ్యుడు తోట వాసు, కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో సమీక్షించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జనసేన పార్టీ ఇన్చార్జులు, పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, పాల్గొన్నారు.

## రూ.20 వేల వస్తువులను అందించిన మణికంఠ స్వీట్ బేకరి బ్రదర్స్




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబరు 3: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం చిట్టివలస గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో 20000 /- విలువ గల బ్లాక్ బోర్డ్స్ , కుర్చీలు , టేబుల్ అవసరమని తెలుసుకున్న శ్రీ మణికంఠ స్వీట్స్ బ్యాకరి అధినేత ఆదిమూలం నాగరాజు బ్రదర్స్ మంచి మనసుతో ఏర్పాటుచేసారు ఈ వస్తువులను నిత్యసేవకులు వెంపాడ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు వెంపాడ శ్రీనివాసరెడ్డి గారు చేతులు మీదుగా కాలేజి ప్రధానాధ్యపకులు డా.ఐ.విజయబాబు గారికి అందజేశారు సార్ మాకు సహాయ సహకారాలు అందజేస్తున్న ఆదిమూలం నాగరాజు గారు బ్రదర్స్ కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జి.లక్ష్మణరావు గారు ( కెమిస్ట్రి లెక్చరెర్ ) స్టాఫ్ పాల్గొన్నారు

## సజ్జల వెంటనే క్షమాపణ చెప్పాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి తాతయ్య




గుడివాడ : కమూనిస్టులపై అనుచిత వాఖ్యలు చేసిన రాష్ట్ర సలహాదారుడు సజ్జాల రామకృష్ణరెడ్డి బే షరత్‌గా వెంటనే క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కార్లు స్టాండు సమీపంలోని సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబుతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అవినీతి మయం అయిందన్నారు. స్మర్టు మీటర్ల పేరుతో మరో మోసానికి తేర తీయడం జరిగిందన్నారు. పాదాయాత్ర సమయంలో మున్సిపల్, అసుపత్రి, రెవేన్యూ, తదితర శాఖలో పనిచేస్తున్న కాట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేస్తానని జగన్ ఇచ్చిన మాటా నిలబేటుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 9 వేల కోట్లు అప్పులు తీసుకున్నట్లు, ప్రభుత్వం లెక్కల ప్రకారం 2లక్షల 50వేలు కోట్లు సంక్షేమ పథకాలు అవుతుందని ప్రకటించడం జరిగిందన్నారు. అయితే మిగిలన 6వేల 50లక్షల కోట్లు ఎమి అయినట్లుని తెలపాలన్నారు. నేడు రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు అకాశాన్ని అంటుతున్న పట్టించుకోకుడా నిమ్మకు నీరుత్తినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పోలీసుల వ్యవస్థలతో కార్మికలపై, ప్రతిపక్షనేతలపై అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు. పోలీసు, సిఐడి సంస్థలతో తమకు ఇష్టాము లేని వారిపై కక్షతో లేనిపోని కేసులను తీసుకువచ్చి బయభ్రతులను చేస్తుందన్నారు. ఇసుకను దోచుకుంటు, మద్యం, గంజాయితో యువతను నశం చేస్తుందన్నారు. వామపక్షల నాయకులను లేనిపోని మాటాలతో కించపరుస్తున సజ్జాల వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో జగన్ సర్కార్‌పై ప్రత్యక్ష పోరాటం చేస్తామాని హెచ్చారించారు.

## పవన్‌కల్యాణ్‌తో గుడివాడ రాజకీయంపై చర్చించిన మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : జనసేన అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్‌తో సోమవారం రాత్రి భేటీ అయిన మాజీ ఎవ్మెల్యే రావి వెంకటేశ్వరరావు. సోమవారం రాత్రి మచిలీపట్నంలో జనసేన అధినేత పవన్‌కాల్యాణ్‌తో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు బేటి అయ్యారు. ఈ సందర్బంగా పవన్ కాల్యాణ్ మాట్లాడుతూ గ్రామస్థాయి నాయకులు నుండి కూడా ప్రతి నాయకుడి కలిసి ముందుకు వెళ్లాలని సూచించారు. ఎటువంటి భేదాభిప్రాయాలకు తావు ఇవ్వద్దని ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఇన్చార్జిలు కూర్చుని ఆ విషయాన్ని మరల పునరావతం కాకుండా చూసుకోవాలన్నారు. రావి వెంకటేశ్వరరావు మంచి వ్యక్తిత్వం గల నాయకుడని ఎక్కడ ఉన్నా నిజాయితీగా పనిచేసే తత్వం ఆయనదన్నారు. గుడివాడలో కొడాలి నానికి బుద్ధి చెప్పాలని, దానికి మా జనసేన పార్టీ మీకు సహకరిస్తుందని రావితో తెలిపారు. ఏదైనా చిన్న చిన్న పొరపాట్లు ఉన్నా కలసి కూర్చుని మాట్లాడు కుని ముందుకు సాగలన్నారు. కొడాలి నానిని ఓడించి ఇంటికి పంపే వరకు జనసేన, టిడిపి కలసి అవిశ్రాంతంగా పోరాడాలని సూచించారు.

## చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతున్న దీక్షలు




నరసాపురం, అక్టోబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 23వ రోజు మంగళవారం నరసాపురం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు పాల్గొని రిలే నిరాహార దీక్షలను ప్రారంభించి తమ సంఘీభావం తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు వాతాడి ఉ మామహేశ్వరరావు, అందే రామకృష్ణ, యర్రంశెట్టి నాగేశ్వరరావు, శీలబోయిన వెంకట నరసయ్య, పెదపాటి శాంతరాజు, కొప్పిరెడ్డి నాగు, మల్లుల బాలకృష్ణ, యాండ్ర సత్యనారాయణ, కుడిపూడి వెంకటరావు, రేవు ప్రభుదాసు, సుంకర శ్రీరామచంద్రమూర్తి, తంగెళ్ల నాగేశ్వరరావు, కౌరు యేసురాజు, వేండ్ర పెద్దిరాజు, కౌరు రామాంజనేయులు, వేండ్ర బాలకృష్ణ, బూసి సునీల్, నేతల ప్రసాద్, కౌరు ఏసు, వీరవల్లి వెంకటేశ్వర్లు, సంధి నరసింహ రావు, పీతాని చిన్ని, గూడూరి నాగరాజు, గూడూరి బద్రీనాథ్, గాడి కోటేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, బొక్కా వీర దుర్గారావు, బొక్కా దుర్గారావు, తమ్మి శేఖర్, ఆకుమర్తి శ్రీను, కడలి మాసేన్, పాలపర్తి నాగరాజు, పితాని నరసింహారావు, ఇలపకుర్తి రామకృష్ణ, రాయుడు నాగరాజు, రాయుడు శివన్నారాయణ, రాయుడు ప్రసాదు, రాయుడు ఏడుకొండలు, రాయుడు ఆంజనేయులు, రాయుడు ముత్యాలు, అడబాల మురళీకృష్ణ, దొంగ శ్రీరామచంద్రుడు ,దండుపోయిన నాగేశ్వరరావు, వేగి కుమార్, చెల్లబోయిన కనకదుర్గ, చెల్లబోయిన రమేష్, రాధాకృష్ణ, గుత్తుల జండారాజు, చినిమిల్లి సాయిరాం, నక్కా ఆనందబాబు, చింతపల్లి వెంకటరావు, తణుకుల కెనడి, గోడి ఆంజనేయులు, గాది వేణు, బస్వాని నాగమణి, బోరా చిన్నయమ్మ, మారాజు ధనకుమార్, నాగిడి రాంబాబు, పొన్నపల్లి త్రినాధరావు, వెంకట సత్యనారాయణ, ఎన్ సావిత్రి, రేవు పద్మారావు తదితరులు రిలే నిరాహార దీక్షలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.

# ఇంటి ముంగిటకే ప్రభుత్వ వైద్య సేవలు: ఎమ్మెల్యే గ్రంధి

భీమవరం, అక్టోబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం దొంగపిండి గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్యసురక్ష వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముందుగా శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. వారికి వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ పథకం పేదవారికి కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యాన్ని



అందించేందుకు ప్రారంభించారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి తనయుడు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వాలు కార్పొరేట్ ఆసుపత్రులకు బకాయిలు పెట్టిన సొమ్మును చెల్లించి తిరిగి ఆరోగ్యశ్రీ పథకానికి ఊపిరి పోసారని అన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మన రాష్ట్రంలోని ఎంపిక చేసిన కార్పొరేట్ ఆసుపత్రిలతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా ఎంపిక చేసిన కార్పొరేట్ ఆసుపత్రులలో సైతం వైద్య సేవలు అందించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయడంతో పాటు వైయస్సార్ హెల్త్ క్లినికల్ పేరుతో ఆసుపత్రులు ఏర్పాటుచేసి ప్రజలకు స్థానికంగా వైద్య సేవలు అందిస్తున్నారని ఫ్యామిలీ పిజిషన్ విధానాన్ని అమలు చేసి ఇంటింటికి వైద్యులు, సిబ్బంది వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు అన్నిరకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్ లాంటి పరీక్షలు కూడా ఉచితంగా చేసి అక్కడికక్కడే మందులు ఇవ్వడంతో పాటు మెరుగైన వైద్యం అవసరమైతే ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులకు రోగులను రిఫర్ చేస్తున్నారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడు కొండలు, వైస్ ఎంపిపి తిరుమాని గంగాభవాని ధనుంజయ, పంచాయతీరాజ్ డిఈ స్వామినాయుడు, గ్రామ సర్పంచులు చిల్లే వెంకటేశ్వర్లు, తిరుమాని శ్రీను, జల్లా కొండయ్య, గుద్దటి రామారావు, బుద్దాల రామకృష్ణ పెనుమల నరసింహస్వామి, గుద్దటి సత్యనారాయణ, విశ్వేశ్వరరావు, రామాయణం కృష్ణమూర్తి, రొక్కాల నాగమణి, కముజు వరలక్ష్మి, రేవు పూర్ణచంద్రరావు , బస్వాని స్వామి, రాంబాబు, బాలకృష్ణ, అంద్రాజు వెంకటరాజు, నాగిడి తాతయ్య, అప్పన్న బాబు పాల్గొన్నారు.

# ఏపీని నెంబర్ వన్ స్థానంలో నిలిపిన జగన్

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపారని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. 61 వ డివిజన్ 262 వ వార్డు సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి వెంకట్రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. వాంబేకాలనీ హెచ్3 బ్లాక్ లో విస్తృతంగా పర్యటించి.. 320 గడపలను సందర్శించారు. ముఖ్యమంత్రి సంతకం చేసిన సంక్షేమ బుక్ లెట్లను అందజేయడంతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై



స్థానికులకు విస్తృత అవగాహన కల్పిస్తూ ముందుకు సాగారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏళ్ల తరబడి పరిష్కారంకాని హెచ్ బ్లాక్ కాలనీవాసుల సమస్యకు ఓటీఎస్ ద్వారా పరిష్కారం చూపినట్లు మల్లాది విష్ణు తెలిపారు. మొత్తంగా 539 మందికి దస్తావేజులు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. ప్రజల నుంచి వినతులపై అధికారులు, సచివాలయ సిబ్బంది కచ్చితంగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. లేకుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మరోవైపు నగర పౌరులు ఎవరైనా ఇతర ప్రాంతాలలో మృతి చెంది స్థానికంగా అంత్యక్రియలు జరిగినట్లయితే చుట్టుప్రక్కల ప్రజల పంచనామాతో వారికి ఇక్కడే డెత్ సర్టిఫికెట్ ఇచ్చే విధంగా ఏప్రిల్ 18, 2022 న రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మల్లాది విష్ణు పేర్కొన్నారు. కనుక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు సత్వర సేవలు అందించాలని యంత్రాంగానికి సూచించారు. అర్హత ఉండి పొరపాటున ఎక్కడైనా మిగిలిపోయిన అర్హులను కూడా ఏడాదికి రెండు సార్లు తలుపుతట్టి మరీ ఈ ప్రభుత్వం మంచి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ 398 మందికి సచివాలయ పరిధిలో ఇళ్ల పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు.

ప్రత్యేకించి 61వ డివిజన్ ప్రజలు చూపిన ఆదరాభిమానాలకుగానూ ప్రతిఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఈఈ(ఇంజనీరింగ్) శ్రీనివాస్, నాయకులు నాళం బాబు, అలంపూర్ విజయ్, భోగాది మురళి, శనగశెట్టి హరిబాబు, ఆర్. ఎన్. నాయుడు, వి.వెంకటేశ్వరరావు, నాగమణి, నాగరాజు, దుర్గాప్రసాద్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సీహెచ్ శ్రీనివాసరావు, రాగోలు పద్మావతి, షేక్ నాగుల్ మీరా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అజయ్‌మిత్రను వెంటనే బర్తరఫ్ చేయాలి: జిల్లా సిపిఐ కార్యదర్శి

గుడివాడ : నిరసన తెలుపుతున్న రైతులను కావలని కారుతో తొక్కించి చంపిన కేంద్ర మంత్రి కుమార్డును కఠినంగా శిక్షించి, తక్షణమే కేంద్ర మంత్రి అజయ్‌మిత్రను భర్తరఫ్ చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా బ్లాక్ డే గా పాటిస్తు ఏఐటియుసి, ఏపి రైతు సంఘంల అధ్వర్యంలో కార్మికలతో కలసి నిరసన తెలిపారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో మురవర్కర్స్‌తో కలసి ఏఐటియుసి




రైతు సంఘం అధ్వర్యంలో 3గురు రైతులను యాక్సిడెంట్ చేసిన అజయ్ మిత్రను వెంటనే పదవి నుండి తొలగించాలని నిరసన తెలిపారు. ఈ సందర్బంగా సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు కార్మికుల హక్కులను కాలరాస్తునయన్నారు. నల్ల చట్టలను వెన్నకి తీసుకోవలని కోరుతూ దేశ రాజదానిలో జరిగిన రైతుల పోరాటాని అణిచి వేయాలని అనాడు కేంద్రమంత్రి కుమార్డు రైతులపై అమనుసంగా కారుతో గుద్ది యాక్సి డెంట్ చేయాడం జరిగిందన్నారు. నేటి వరకు చనిపోయిన కుటుంబలను అదుకోలేందన్నారు. రైతులకు గిట్టు బాటు ధరను, పండించిన పంటను రైతుల వద్ద నుండి నేరుగా కోనుగోలు చేయాలని రైతుల చేస్తున నిరసనను అణిచి వేయాలని కేంద్రమంత్రి తన కారుతో 3గురు రైతులు, 2విలేకర్లును తొక్కించి హత్యలు చేసిన అజయ్‌మిత్రను ప్రదాని నరేంద్రమోడి కేంద్రమంత్రిగా కోనసాగించడం దారుణమన్నారు. రాష్ట్రంలో జగన్‌పాలన చూస్తుంటే కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తు, పోలీసులతో ప్రతిపక్షలను అక్రమంగా అరెస్టులు చేస్తుందన్నారు. వెంటనే కేంద్రమంత్రి పదవి నుండి అజయ్ మిత్రను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహయ కార్యదర్శి మెరుగుమాల విజయ్, కార్మిక నాయకులు పద్మరావు, దుంపల స్వామి, బి.శ్రీనివాసరావు, గొరిపర్తి దుర్గరావు, గౌరినాయుడు, రాంబాబు, భీమయ్య, నక్క అప్పాలరాజు, అక్కినేనేఇ కృష్ణ, వై అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధ్వర్యంలో 21వ రోజు కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు



గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 21 వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం టిడిపి సాంస్కృతిక విభాగాం నాయకలు చేస్తున్న దీక్షలను ప్రారంభించిన రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు వ్యతిరేకంగా విదేశాల్లోని ప్రజలు సైతం నిరసనలు తెలుపుతున్నారని, ఆయన అరెస్టును జీర్ణించుకోలేక రాష్ట్రంలో దాదాపు 100 మంది పైగా చనిపోయారన్నారు. దీక్ష శిభిరానికి వచ్చిన మాజీ ఎంపి కోనకళ్ళ నారాయణ మాట్లాడుతూ రాజకీయ కుట్రలో భాగంగానే, చంద్రబాబుపై బురదచల్లే ప్రయత్నాన్ని అధికార పార్టీ చేస్తుందని మండిపడ్డారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న టిడిపి అనుబంధం విభాగ కళాకారుల సంఘ నాయకులను ఆయన అభినందించారు. 45 ఏళ్ల పాటు ప్రజలకు నీతివంతమైన పాలన అందించిన చంద్రబాబు నిజాయితీ తెలుగు ప్రజలందరికీ తెలుసన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను చూసి విసుగెత్తిన ప్రజలు, ఎప్పుడు ఎన్నికలు జరిగినా తిరిగి చంద్రబాబును అధికారంలోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, నాయకలు కంచర్ల సుధాకార్, మజ్జాడ నాగరాజు, బేల్లంకొండ ఏడుకొండలు, యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మి, కొల్లి రమ్య, మాదాల సునీత, దీక్షా శిబిరానికి మద్దతుగా నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అధికారం ఉంది కదా అని అహంకారం వద్దు: స్వామి డాక్టర్ పొన్న యుగంధర్



ప్రజా పాలన ,(కార్వేటినగరం- ప్రతినిధి): గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం కేంద్రం జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పొన్న యుగంధర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటి రోజున ఉడమలకుర్తి గ్రామంలో 27 కోట్ల రూపాయలతో హైవే బ్రిడ్జి కి శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ప్రమాణం చేసి పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తీసుకున్నట్టు నువ్వు నిరూపిస్తే నువ్వు ఏమి చెప్పినా నేను చేయడానికి సిద్ధం అని సవాల్ విసిరారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఏ విధంగా అభివృద్ధి చేశారు ప్రజలు చూస్తున్నారు. మీరు నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్న గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతి గడపలో నిరసన సెగలే తప్ప మీకు స్వాగతాలు లేవు అది మీరే గ్రహించాలని హితవు పలికారు. అదేవిధంగా 24 ఎన్నికలు మీకు,మీ కుటుంబ సభ్యులకే టికెట్ రావాలని ఆ దేవదేవుడైన కలియుగ వెంకటేశ్వర స్వామిని కోరి ప్రార్థిస్తున్నాను. 24 ఎన్నికల్లో స్వామి నిన్ను ఓడించే పార్టీ ఏకైక పార్టీ జనసేన పార్టీనే అనే ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రాజుల కండ్రిగ గ్రామంలో జనసేన ఫ్లెక్సీలను తొలగించాలంటూ పంచాయతీ కార్యదర్శి జనసేన నాయకులను బెదిరించడం పై మండిపడ్డారు. గ్రామంలో ఉన్న ఫ్లెక్సీలను తొలగించకుండా మీ పార్టీ నాయకులు అక్కడ ఉన్న ఫ్లెక్సీలు కన్నా వెయ్యి రెట్లు ఏర్పాటు చేసుకోని మా పార్టీ ఫ్లెక్సీలను ఎందుకు తొలగిస్తారు ప్రశ్నించారు. గ్రామంలో ఫ్లెక్సీలను తొలగిస్తే మరు క్షణమే ధర్నాకు దిగుతారని తెలిపారు. గ్రామ గ్రామాల్లో తిరుగుతూ ఉన్నావు గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించు మన దుర్గాపురం రోడ్డు బాగోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు ప్రజా సమస్యలను పరిష్కరించాలి తప్ప ఫ్లెక్సీలను తొలగించాలంటూ అధికారులపై ఒత్తిడి తేవడం ఏంటి ఇదే నాయకత్వ లక్షణం కాదు అని అన్నారు. అదే గ్రామంలో తారు రోడ్డుపై మట్టి వేయడం ఏమిటి తారు రోడ్డు డ్యామేజ్ అయితే తారు రోడ్డు వేయాలి మరియు ప్రజా సమస్యలను కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలి సమస్యల గురించి పోరాటం చేయాలి అని జనసేన డిమాండ్ చేస్తుందని అన్నారు.

## చంద్రబాబు విడుదల కావాలని ప్రత్యేక పూజలు చేసిన పులివర్తి సుధా రెడ్డి...



తిరుపతి జిల్లా, యర్రావారిపాళ్లెం మండలం, అక్టోబర్ 03 (ప్రజాపాలన న్యూస్): యర్రావారిపాళ్లెం మండలం, తలకోన సిద్దేశ్వర స్వామి దేవాలయంలో చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి చంద్రబాబు జైలు నుండి తొందరగా విడుదల కావాలని సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా తలకోన ఆలయంకు చేరుకున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు పులివర్తి సుధా రెడ్డికి ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు ఏ తప్పు చేయకుండా అక్రమ అరెస్టు చేశారని ఆమె అన్నారు.

## ఉత్కంఠంగా మారిన పిల్లాడి కిడ్నాప్ కేసు సుఖాంతం



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం: తెల్లవారుజామున తిరుపతి బస్టాండ్ నందు కిడ్నాప్ కాబడిన రెండు సంవత్సరాల వయసు కలిగిన ఆరు మురుగన్ అనే అబ్బాయిని అవిలాల సుధాకర్ అనే వ్యక్తి తెల్లవారుజామున మూడున్నర గంటలకు ఆటోలో తీసుకుని వెళ్లి ఏర్పేడు మండలం మాధవమాల గ్రామంలో ఉన్నటువంటి సుధాకర్ అక్క అయినా ధనమ్మకి అప్పగించారు ఈరోజు ఉదయం టీవీలలో ప్రసారమాధ్యమాలలో కిడ్నాప్ అయినట్టు సమాచారం వస్తూ ఉండటంతో మాధవమాల సర్పంచ్ కరిముల్లా ఇంట్లో చిన్నారిని గుర్తించి పోలీస్ వారికి సమాచారం అందించారు. స్పందించిన ఏర్పేడు సీఐ శ్రీహరి తన సిబ్బందితో ధనమ్మ ఇంటి వద్దకు చేరుకొని పిల్లవాడిని పోలీస్ స్టేషన్ తన అవిలాల సుధాకర్ నాకు బిడ్డలు లేరని తీసుకొచ్చానని తెలిపాడు అన్నారు. సుధాకర్ పరారీలో ఉన్నట్లు సీఐ శ్రీహరి తెలిపారు. పిల్లవాడు ఏర్పేడు పోలీస్ స్టేషన్ నందు సురక్షితంగా ఉన్నాడు. కేసు నమోదు కావడంతో పిల్లవాడిని ఈస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఏర్పేడు మండల అధ్యక్షులుగా ఈగల బాలాజీ ఎన్నిక



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తితిరుపతి జిల్లా ఏర్పేడు మండల అత్యవసర కార్యవర్గ సమావేశము మండల అధ్యక్షులు కొంగర మునస్వామి రెడ్డి ఆధ్వర్యములో కార్యకర్తల సమావేశములో పాల్గొన్నాను. రానున్న ఎన్నికల దృష్ట్యా యువకుడు ఈగల బాలాజీని నూతన అధ్యక్షుడుగా ఏకగ్రీవముగా ఎన్నుకోవడం, దానిని అందరు ఏకాభిప్రాయముతో అంగీకరించడము దానిని అందరము కలిసి ఆమోదించడం జరిగినది. ఈ సందర్భముగా నూతన అధ్యక్షులుగ ఎన్నికయిన ఈగల బాలాజీకి శుభాకాంక్షలు తెలియచేయచేస్తున్నాను. రానున్న రోజులలో అందరు కలిసి పనిచేయాలని సూచించడము జరిగినది, అదేవిధముగా ఇప్పటి రకు అధ్యక్షులుగా పనిచేసిన మునస్వామి రెడ్డి కి ధన్యవాదములు. అని కోలా ఆనంద కుమార్ చెప్పారు ఈ కార్యక్రమం లో. బీజేపీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దేశవ్యాప్తంగా బ్లాక్ డే ను జయప్రదం చేయాలని పిలుపు



నందిగామ అక్టోబర్ 3 ప్రజాపాలన ప్రతినిధి: దేశ వ్యా ప్తంగా బ్లాక్ డే ను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కే గోపాల్ పిలుపునిచ్చారుఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ4 మంది కారు గుద్ది చంపిన బిజెపి రక్షణ సహాయ మంత్రి కుమారుడు పై చర్యలు తీసుకోవాలని, బేషరతుగా కేంద్ర మంత్రి అజ య్ మిశ్రా ను కేంద్ర మంత్రి నుంచి తొలగించాలని, రా ష్ట్ర ప్రభుత్వం ఉద్యమాలపై పోరాటాలపై నిర్బంధనల ను తక్షణమే నిలుపుదల చేయాలని .రైతులకు గిట్టు బాటు కనీస మద్దతు ధర కల్పించాలని, కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరు తూ మరియు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పని కి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చే శారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అ ధ్యక్షులు సలికేటి నరేష్, మాణిక్యం, రూతుమ్మ ,నాగ రాజు, రమేష్ ,సతీష్, కార్మికులు పాల్గొన్నారు

## జగన్ కళ్ళలో ఆనందం చూసేందుకే సిఐడి సిట్ బరితెగించింది

### నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట? అక్టోబర్ 3. (ప్రజా పాలన ప్రతినిధి.): జగన్ అరాచక పాలనకు ఇంకా ఆరు నెలలే ఉందని జగన్ కక్ష సాధింపునకు ప్రజలనే బలి పెట్టాడు దీనికి తగిన శాస్తి తప్పదు ప్రజలే ఓటుతో బుద్ధి చెబుతారు అని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. మంగళవారం నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసనఎన్టీఆర్, కోడెల, అంబేద్కర్, చిత్రపటాలకు పూలమాలలు వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ చదలవాడ అరవింద బాబు వేములపల్లి నర్సయ్య అధ్యక్షత వహించిన కొల్లి బ్రహ్మయ్య . ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ధైర్యానికే ధైర్యం లాంటివారు చంద్రబాబు జగన్ వెకిలి నవ్వు చూడలేక జనాలు సచ్చిపోతున్నారు పెద్దాయన చాలా స్ట్రాంగ్ గా ఉన్నారు. పిల్ల కుక్కలు సునకానందం పొందుతున్నారు అన్నారు ఈ అరాచక పాలన ఇంకా 6నెలలే అని గుర్తుంచుకోవాలి అన్నారు అంతేకాకుండా జగన్ పగ ప్రతికారాలకు రాష్ట్రాన్ని బలి చేశాడు జగన్ కక్ష సాధింపునకు ప్రజలనే బలి పెట్టాడు దీనికి తగిన శాస్త్రి తప్పదు ప్రజలే ఓటుతో తగ్గిన గుణపాఠం చెప్తారు అన్నారు స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టుపై సిట్ విచారణ పూర్తిగా కక్ష సాధింపు చర్య మాత్రమే జగన్ కళ్ళలో ఆనందం చూసేందుకే సిఐడి సిట్ బరితెగించిందని తెలియజేశారు అనంతరం డాక్టర్ చదలవాడ అరవింద బాబు రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు ,మనసే షరీఫ్ , కొట్ట కిరణ్ కుమ్మెత్త కోటిరెడ్డి ,వాసిరెడ్డి రవి , రావెళ్ల పెదనాగేశ్వరవు ,మాబు , కొల్లి వెంకటేశ్వర్లు ,దీక్షలో కూర్చున్న మహాశక్తి మహిళలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు ,బూత్ కన్వీనర్లు ,పాల్గొన్నారు.

## డాక్టర్ చదలవాడ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 3 (ప్రజాపాలన ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయు అధ్యక్షులు నారా: చంద్రబాబు నాయుడుగారి అక్రమ అరెస్టుకు నిరసనగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో నరసరావుపేట మండలం కేసనపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువతి యువకులు అత్యధికంగా పాల్గొని మేము సైతం బాబు కోసం అంటూ నినాదాలు చేస్తూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ చంద్రబాబు ను అరెస్టు చేసి జగన్మోహన్ రెడ్డి ఆనందం చిన్నుతున్నాడని అన్నారు తెలుగుదేశం పార్టీ అందరూ ఒక తాటిపై వచ్చారని రానున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం నాయకులు గెలవబోతున్నారని అన్నారు ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలకు మహిళలు పెద్ద ఎత్తున రావడం సంతోష్కరమని వైసిపి ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రజల తెలుగుదేశం వైపు ఉన్నారని అరవింద బాబు అన్నారు ఈ కార్యక్రమంలో కేసానిపల్లి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో మనమంతా భాగస్వాములం




ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహన ప్రియ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడమైనది. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా ఏర్పేడు మండల యంపిపి గీత హాజరయ్యారు. ఈ సందర్భంగా యంపిపి గీత మాట్లాడుతూ గ్రామంలో జరగవలసిన అభివృద్ధి పనులపై గ్రాలసభలో చర్చించుకొని గ్రామస్తులందరూ సహాయసహకారాలందించి గ్రామాన్ని అభివృద్ధిచేసుకోవాలని తెలెయచేసారు. గ్రామస్తులు ఉపాధి పనులలో భాగంగా పంటపొలాలలోని పంట కాలువలు పునరుద్దరించాలని కోరారు. మిట్టఇండ్లులో పడిపోవటానికి సిద్ధంగా ఉన్న కరెంట్ పోల్ల స్థానంలో కొత్త పోల్ లు ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు సూచనలు మేరకు అధికారులతో మాట్లాడి దురాక్రమణకు గురైన పంటపొలాలలోని పంటకాలువలను త్వరగా సిద్దంచేయిస్తానన్నారు. అలాగే కొత్త కరెంట్ పోల్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఇంకనూ మన గ్రామాభివృద్ధికి మనమందరం భాగస్వాములమవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారుమెంబర్లు పంచాయితీ కార్యదర్శి లోకముని సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షిత కార్యక్రమం లో కామసాని పద్మనాభ రెడ్డి



ప్రజాపాలన న్యూస్. వెదురు కుప్పం మండలం ఆళ్లమడుగు గ్రామ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన జగనన్న సురక్షిత కార్యక్రమంలో ఈరోజు ముఖ్య అతిధులుగా ఎంపీపీ నాగరాణి జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీపీ నాగరాణి మాట్లాడుతూ జగనన్న పెట్టిన పథకాలు గాని జగనన్న సురక్షిత ఎంతోమందికి ఆ భాగ్యులకు మండలాల్లో గానిప్రతి గ్రామంలో కూడా రోగులకు మంచి వైద్యం అందిస్తున్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి రుణపడి ఉండాలని మీరందరూ కోరుకోండి అని తెలియజేశారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి ప్రసంగిస్తూ రాబోయే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిచే గెలుపొందాలని చేశారు. రాబోయే ఎన్నికల్లో కూడా జగనన్న వస్తే మరెన్నో పథకాలు అందుతుందని తెలియజేశారు. అంతేకాకుండా మనము ఇలాంటి కంటి అద్దాలు గాని మనకు ఒంటికి సంబంధించిన ఎటువంటి వైద్యం అందించే వ్యక్తి ఎవరంటే మన జగనన్న అని చెప్పుకోవాలి ఎందుకంటే దివంగతి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా మంచి ఆలోచనతో 104 అంబులెన్స్ ప్రవేశపెట్టారు. జగనన్న ఆరోగ్య సురక్షిత, ఆరోగ్యశ్రీ ఎంతోమంది అభాగ్యులు అవకాశాన్ని చేసుకున్నారని తెలియజేశారు. మన గవర్నమెంట్ ద్వారా కిడ్నీలు, అప్రెంటిసిలు మరెన్నో వ్యాధులు కు బాధపడుతున్న ప్రజలకు సీఎం రిలీజ్ పండు ద్వారా రుణం కూడా లబ్ధి పొందుతున్నారు. జగనన్న సురక్షిత ప్రతి గ్రామాల్లో కూడా కార్యక్రమం ఈ కార్యక్రమం జరుగుతుంది ప్రతి ఒక్కరు సర్దినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో సుధాకర్ రావు, వైద్యురాలు డాక్టర్ ప్రవీణ, ఎంపీపీ నాగరాణి, వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, వెదురు కుప్పం మండలం సర్పంచుల అధ్యక్షురాలు కామసాని భారతి, ఆలమడుగు సర్పంచ్ నవనీతమ్మ, వైఎస్ఆర్సిపి యువ నాయకుడు దామోదర్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు దేవరాజు రెడ్డి, రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు జితేందర్, యనమల మంద పంచాయతీ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నాగరాజు, సచివాలయాల వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి, యువ నాయకుడు డేనియల్, సచివాలయం సిబ్బంది వాలంటరీ వ్యవస్థ ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, నర్సులు ఆశా వర్కర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి. : మల్లేపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు సందర్భన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ కాకినాడ జిల్లా నూతన అధ్యక్షులు గా నియమితులైన గ్రంధి నాగ సుబ్రహ్మణ్యం గారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రంధి నాగసుబ్రహ్మణ్యం కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మల్లేపల్లి గండేపల్లి మురారి జగ్గంపేట వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య సంఘ సభ్యులు వైశ్య ప్రముఖులు రాజకీయ ప్రముఖులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## మల్లేపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధి జయంతి వేడుకలు

గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి: మల్లేపల్లి గ్రామంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 154 జయంతి వేడుకలు సందర్భంగా ఘనంగా జరిగిన వి 210 ఎ జిల్లా గవర్నర్ వాసవియన్ సిల్వర్ స్టార్ కె సి జి ఎఫ్ శ్రేయోభిలాషి కాకి మణికంఠ కుమార్ మరియు రీజనల్



చైర్మన్ మానేపల్లి బంగారాజు గారి అధికారిక పర్యటన లో భాగంగా మల్లెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మహాత్మా గాంధీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం ఉప్పలపాడు శివాలయం లో ఆశీర్వాదం తీస్కొని తరువాత విధి వ్యాపారులకు ఎండ వర్షం నుండి ఇబ్బంది పడకుండా వ్యాపారమునకు నిడనిచ్చే గొడుగులను అందచేశారు అనంతరం మల్లేపల్లి ఉన్నత పాఠశాలలో ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం. జరిగింది ఈ కార్యక్రమంలో రాజమండ్రి నిత్య క్లినిక్ అధినేత ఎన్. ఎస్. పాపారావు వారి బృందం మరియు కాకినాడ జీయర్ కెన్సర్ ఇన్స్టిట్యూట్ నుంచి డాక్టర్ రమ్య గారి బృందం అలాగే గండేపల్లి ప్రాథమిక కేంద్రం తరపున డాక్టర్ సౌమ్య వారి బృంద సభ్యులు పాల్గొని వీళ్ళందరూ సంయుక్తంగా రోగులకు వైద్య సేవలు అందించారు. పర్మినెంట్ ప్రాజెక్టు క్రింద రెండు బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. మరియు స్కూల్ పిల్లల్లకు పుస్తకాలు పంపిణి కార్యక్రమం లో పాల్గొని సేవలు అందించిన వారందరికీ అల్పాహారం మరియు భోజనములు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న గవర్నర్ గారికి, డాక్టర్స్ బృందానికి, క్లబ్ మరియు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీడీపీ మాజీ మంత్రి సత్యనారాయణపై చర్యలు తీసుకోవాలి : కృపా లక్ష్మి



కార్వేటినగరం : రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మని డిప్యూటీ సీఎం తనయు, రాష్ట్ర మహిళా నాయకురాలు కృపాలక్ష్మి విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. మంత్రి ఆర్కే రోజాపై టీడీపీ మాజీ మంత్రి బండారు సత్యనారాయణ చేసిన అనుచిత వ్యాఖ్యలకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. రాష్ట్రంలో ఏ మహిళపైనా అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై తక్షణమే కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష! సర్పంచ్ ఆదం

కార్వేటి నగరం : పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని అన్నూర్ సర్పంచ్ సుందర్ రాజ్



అథం అన్నారు. కార్వేటి నగరం మండలం అన్నూరు గ్రామపంచాయతీలోని సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుందర రాజ్ ఆథం మాట్లాడుతూ ప్రతి ఇంటి గడప వద్దకే ప్రజలు ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ఒక్క రూపాయి కూడా భారం లేకుండా నాణ్యమైన వైద్యం అందించడం జగనన్నర సురక్ష కార్యక్రమంలో లక్ష్యం అని తెలిపారు అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చే రోగులకు ఉచితంగా మందులు ఉచితంగా కంటి పరీక్షలు చేస్తారన్నారు. ప్రభుత్వం అందించే ఈ అవకాశాన్ని గ్రామాలలో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండల వైద్యాధికారి ఎంపీడీవో మోహన్ మురళి ఎమ్మార్వో ఆధ్వర్యంలో జగనన్న వైద్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలకు ఇబ్బంది లేకుండా వివిధ విభాగాలుగా మందులు పంపిణీ హెల్ప్ డెస్క్ కౌంటర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ విభాగాలు ఏర్పాటు చేసి ఆన్లైన్లో నమోదు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఢిల్లీ ఏకాంబరం మండల వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# నితిన్ పాత్ర పై ఫన్నీ ఫ్లాష్ బ్యాక్





'ఛలో 'భీష్మ సినిమాలతో తన ఖాతాలో భారీ విజయాలను నమోదు చేసుకున్న వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్ హీరోగా ప్రస్తుతం మరో సినిమా వస్తోంది. ఈ సినిమాకి సంబంధించి ఇప్పుడు ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ వినిపిస్తోంది. నితిన్ క్యారెక్టర్ పాయింట్ ఆఫ్ వ్యూలో సాగే ఫ్లాష్ బ్యాక్ చాలా ఫన్నీగా ఉంటుందని.. గత అనుభవాల రీత్యా ప్రేమ పై భయాన్ని పెంచుకున్న హీరో.. ఆ భయాన్ని కనబడకుండా దాచడానికి చేసే ప్రయత్నాలు కూడా ఫన్నీగా ఉంటాయని తెలుస్తోంది.మొత్తానికి మరో కొత్త కథతో నితిన్ – వెంకీ కుడుముల ఎంటర్ టైన్ చేయబోతున్నారు. ఇక ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ భారీ తారాగణంతో భారీ స్థాయిలో నిర్మించబోతుంది. ఎలాగూ భీష్మ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ వసూళ్ళను సాంధించి బ్లాక్ బస్టర్ గా నిలిచింది. దాంతో వెంకీ కుడుముల తర్వాత సినిమా పై ప్రేక్షకుల్లో కూడా బాగా ఆసక్తి ఏర్పడింది. మొత్తానికి ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఈ సినిమా వచ్చేలా ఉంది.

# గోపీచంద్ సినిమాలో స్పెషల్ ట్రాక్



యాక్షన్ హీరో గోపీచంద్ హీరోగా దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో ఓ మూవీ చేసేందుకు సిద్ధం అయిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమాలో ఓ స్పెషల్ కామెడీ ట్రాక్ ఉంది. ఇప్పుడు ఈ ట్రాక్ కోసం ఓ భారీ సెట్ ను వేయడానికి ప్లాన్ చేస్తున్నారు. మరి శ్రీనువైట్ల, గోపీచంద్ తో ఏ రేంజ్ లో కామెడీ ట్రాక్ ను డ్రైవ్ చేస్తాడో చూడాలి. అన్నట్టు సినిమాలో గోపీచంద్ గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్ గా ఉంటుందని తెలుస్తోంది. ఇక ఈ మూవీని చిత్రాలయం స్టూడియోస్ సంస్థ పై ప్రొడక్షన్ నెంబర్ వన్ గా వేణు దోనేపూడి ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఇంకా ఇతర నటీనటులు సాంకేతిక నిపుణుల వివరాలను ప్రకటించాల్సి ఉంది. అన్నట్టు ఈ మూవీకి విశ్వం అనే టైటిల్ ని యూనిట్ పరిశీలసిస్తోందట. స్క్రిప్ట్ కి తగ్గట్లుగా ఈ టైటిల్ సరిపోతుందని అంటున్నారు.

# 'యానిమల్'క్రేజ్ తో రష్మిక పెంచేసిందా..?

నేషనల్ క్రష్ బ్యూటీ రష్మిక మందన్న క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందులోనూ సోషల్ మీడియా లో భారీ ఫాలోయింగ్ ఉన్న నటి. తనదైన శైలి చమత్కారలతో జనాల్ని ఆకర్షించడంలో అమ్మడి దగ్గర ఉన్న టెక్నిక్ లే మరే నటి దగ్గరా లేవంటే అతిశయోక్తి కాదు. వెండి తెర గొప్ప పెర్ఫార్మర్ మాత్రమే కాదు అంతకు మంచి తనదైన శైలిలో ఎదుట వారిని ఆకర్షించుకోవడంలో తనదమైన ముద్ర కనిపిస్తుంది. అందుకే సోషల్ మీడియాలో అంత ఫాలోయింగ్ ఉన్న నటి అయింది. ఇక కెరీర్ పరంగా టాలీవుడ్ టూ బాలీవుడ్ దూసుకుపోతుంది. పుష్ప తో పాన్ ఇండియా క్రేజ్ ని ఆస్వాదిస్తోంది. యానిమల్ కూడా హిట్ అయితే ఆమ్మడి రేంజ్ టచ్ చేయని స్థాయికి రీచ్ అవుతుందని అంచనాలున్నాయి. మరి ఈ బ్యూటీ ఒక్కో సినిమాకి ఎంత ఛార్జ్ చేస్తుంది అంటే ఇంతవరకూ మూడు కోట్లు అని వినిపించింది. తాజాగా అమ్మడు మరో కోటి పెంచి నాలుగు కోట్లు పారితోషికంగా తీసుకుంటుందన్న విషయం లీకైంది. ఈ కోటి పెపకం అన్నది ఈ మద్యనే జరిగినట్లు తెలుస్తోంది. పుష్ప రిలీజ్ అనంతరం రష్మిక హైక్ చేస్తుందని ప్రచారం సాగిందిగానీ..అందులో క్లారిటీ లేదు. అయితే తాజాగా ఆమె అమ్మడి డైరీలో కొత్త రూల్స్ రాసిపెట్టికుందిట. దీనిలో భాగంగానే పారితోషికంలోనూ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. యానిమల్ రిలీజ్ అయి హిట్ అయితే ఆ నెంబర్ కూడా పెంచే అవకాశం ఉందిట. లేదంటే యధావిధిగా నాలుగు కోట్లు తీసుకుంటుంది. ఇక్కడ కోటి పెంచడానికి ఓ కారణం ఉంది. యానిమల్ రిలీజ్ కి ముందే ఇలా చేస్తే! ఈ గ్యాప్ లో కొన్ని ప్రాజెక్ట్ లు లాక్ చేయొచ్చు. వాటి ద్వారా తాను కోట్ చేసిన మొత్తం వస్తుంది. ఒకవేళ సినిమా అటు ఇటూ అయితే బ్యాలెన్స్ గా వెళ్లొచ్చు ! అన్నది అమ్మడి ప్లాన్ గా తెలుస్తోంది. ఇక ఎండార్స్ మెంట్స్ విషయంలో రష్మిక చాలా కాలంగా దూసుకుపోతున్న సంగతి




తెలిసిందే. తన దగ్గరకువచ్చిన ఏ బ్రాండింగ్ ని విడిచిపెట్టదు. వాటి ద్వారా ఎంతో కొంత ఆదాయం సమకూరుతుందని కమిట్ అవుతుది. ఆ లెక్కన చూస్తే రష్మిక మందన్న నికర విలువ 45 కోట్లు. నివేదికలప్రకారం ఎనిమిది కోట్లు వార్షిక ఆదాయంతో నెలకు 60 లక్షల వరకూ సంపాదిస్తోందని తెలుస్తోంది.


# వచ్చేది డైనోసార్ ధనుష్.. రిస్క్ వద్దు!

ఈ ఏడాది మిగిలిపోయిన మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో ప్రభాస్ సలార్ – షారుక్ డంకీ. డిసెంబర్ మూడో వారంలో ఇవి రిలీజ్‌కు రెడీగా ఉన్నాయి. సినీ ప్రియుల దృష్టంతా ఈ రెండు చిత్రాల మీదే ఉంది. దీంతో ఈ రెండు చిత్రాలకు అటు ఇటు కొద్ది రోజుల వరకు ఏ సినిమాలు వచ్చేందుకు సాహసం చేయవు! కానీ ధనుశ్ పాన్ ఇండియా మూవీ కెప్టెన్ మిల్లర్ మాత్రం విడుదల సాహసానికి సిద్ధంగా ఉంది. డిసెంబర్ 15న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. వాస్తవానికి ఈ చిత్రం విడుదల తేదీని ఎప్పుడో అనౌన్స్ చేశారు. అప్పటికీ షారుఖ్ ఖాన్ డంకీ మాత్రమే డిసెంబర్ రిలీజ్‌కు కన్ఫార్మ్ అయ్యింది. బాలీవుడ్ చిత్రం కావడంతో మిల్లర్ మేకర్స్.. పెద్ద పోటీగా భావించలేదు. కానీ



ఇప్పుడు పరిస్థితి అలా లేదు. అనూహ్యంగా సలార్ వచ్చి డిసెంబర్ మూడో వారానికి చేరింది. పైగా రీసెంట్‌గానే జవాన్‌తో మరో రూ. 1000కోట్ల హిట్‌ను అందుకున్నారు షారుక్. అంటే ఇప్పుడు సలార్ – డంకీకి విపరీతమైన క్రేజ్ నెలకొని ఉంది. మరి ఇలాంటి సమయంలో కేవలం వారం రోజుల వ్యవధిలో ముందుగా వచ్చి.. మిల్లర్.. పైసా వసూలు చేయడం సాధ్యమేనా అంటే చెప్పడం కాస్త కష్టమే. గతంలో... 2018 డిసెంబర్‌లో ధనుశ్ 'మారి 2' రిలీజ్ చేసినప్పుడు.. అప్పుడు పోటీగా.. షారుక్ ఖాన్ జీరో, యష్ కేజీయఫ్ ఛాప్టర్ 1, మోహన్ లాల్ ఒడియన్, అక్వమెన్ వంటివి ఉన్నాయి. అయినా కూడా 'మారి 2' కమర్షియల్‌గా మంచి సక్సెస్‌ను అందుకుంది. ఇప్పుడు కూడా అలాంటి సీన్ రిపీట్ అవుతుందనే ధీమాతో సినిమా రిలీజ్ చేస్తే.. కష్టమే! ఎందుకంటే ఈ సారి పోటీగా వచ్చేది డైనోసార్. తక్కువ అంచనా వేయలం. కాబట్టి.. మిల్లర్ ఫైనల్ డెసిషన్ చాలా క్యాలికులేషన్లపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ ఢీ కొట్టేందుకు రెడీ అయిందా.. తమిళంలో ఓకే కానీ ఇతర భాషల్లో కష్టాలు తప్పవు. ఇకపోతే ఈ పీరియాడిక్ డ్రామాలో ప్రియాంకా మోహన్ హీరోయిన్, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, సందీప్ కిషన్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే రిలీజైన టీజర్ ఆకట్టుకుంది.


# "స్కంద 2" పై లేటెస్ట్ క్లారిటీ.!




టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా శ్రీలీల మరియు సాయి మంజ్రేకర్ లు హీరోయిన్ లుగా మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన సాలిడ్ మాస్ యాక్షన్ డ్రామా "స్కంద" కోసం అందరికీ తెలిసిందే. మరి మాస్ అంచనాలు నడుమ వచ్చిన ఈ చిత్రం మాస్ ఆడియెన్స్ ని అయితే మెప్పించింది. ఇక వసూళ్ల పరంగా కూడా రామ్ కెరీర్ లో సాలిడ్ నంబర్స్ ని రిజిస్టర్ చేసిన ఈ చిత్రం ఇంట్రెస్టింగ్ గా సీక్వెల్ ని కూడా మేకర్స్ ఫిక్స్ చేసారు.అయితే క్లైమాక్స్ లోనే రివీల్ చేసిన ఈ అంశంపై లేటెస్ట్ క్లారిటీ అయితే తెలుస్తుంది. ఈ చిత్రానికి ఫైనల్ రన్ ఎలా ఉన్నప్పటికీ బోయపాటి మాత్రం సీక్వెల్ ని రెడీ చేయడం అయితే ఖాయం అట. దీనితో అయితే స్కంద సీక్వెల్ డెఫినెట్ గా రాబోతుంది అని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# రూల్స్ రంజాన్ పై ఎన్ని ఆశలో..

కిరణ్ అబ్బవరం హీరోగా హాట్ బ్యూటీ నేహా శెట్టి హీరోయిన్ గా తెరకెక్కిన ప్రేక్షకుల ముందుకి రాబోతోన్న సినిమా రూల్స్ రంజన్. ఇంటరెస్టింగ్ పాయింట్ తో జ్యోతికృష్ణ ఈ చిత్రాన్ని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. గోపీచంద్ ఆక్సిజన్ తర్వాత జ్యోతికృష్ణ లాంగ్ గ్యాప్ తీసుకొని చేస్తోన్న మూవీ ఇదే కావడం విశేషం. ఇక కిరణ్ అబ్బవరం కెరియర్ లో కూడా కాస్తా హైబడ్జెట్ లోనే మూవీ తెరకెక్కింది. ఇప్పుడు కిరణ్ అబ్బవరంకి రూల్స్ రంజన్ మూవీతో బ్లాక్ బస్టర్ పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజావారు రాణిగారు సినిమాతో టాలీవుడ్



లోకి అడుగుపెట్టిన కిరణ్ అబ్బవరంకి ఆ సినిమా మంచి ఇమేజ్ తీసుకొచ్చింది. దీంతో వరుస అవకాశాలు క్యూ కట్టాయి. ఈ ఏడాది వినరో భాగ్యము విష్ణుకథ మూవీ పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. అయితే కమర్షియల్ ఫార్మాట్ లో వచ్చిన మీటర్ మాత్రం డిజాస్టర్ అయ్యింది. ఈ రెండు చిత్రాల తర్వాత ఈ ఏడాది రూల్స్ రంజన్ మూవీతో మరల కిరణ్ థియేటర్స్ లో తన అదృష్టం పరీక్షించుకోవడానికి సిద్ధమయ్యాడు. ఈ మూవీ అక్టోబర్ 6న థియేటర్స్ లో రిలీజ్ కాబోతోంది. కనీసం రూల్స్ రంజన్ తో అయిన కెరియర్ లో ఒక బ్లాక్ బస్టర్ హిట్ ని ఖాతాలో వేసుకోవాలని కిరణ్ అబ్బవరం ఎదురుచూస్తున్నారు. చేతినిండా సినిమా అవకాశాలు అయితే ఉన్నాయి. అయితే చెప్పుకోవడానికి కిరణ్ అబ్బవరంకి ఒక సాలిడ్ హిట్ అయితే లేదు. ఇక జ్యోతికృష్ణ కూడా కచ్చితంగా రూల్స్ రంజన్ తో దర్శకుడిగా టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని క్రియేట్ చేసుకోవాలని అనుకుంటున్నారు.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.